సంపుటం 11 సంచిక 334 100973 స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 45

గోలకొండపత్రిక

17—12—1958 హైదరాబాద్ బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు 7 నయా పైసలు

బిహారు శాసనసభ ముందు ఉపాధ్యాయుల ప్రదర్శన

పాట్నా, డిసెం 16: 70 మంది ఉపాధ్యాయినులతోసహా 3 వేల సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు నేటిమధ్యాహ్నం బిహార్ శాసన సభా భవనంముందు ప్రదర్శనల జరిపారు. వీరు బిహారురాష్ట్రపు అన్ని ప్రాంతాలనుండి ప్రదర్శనల జరుపు నిమిత్తం ఇక్కడికి వచ్చారు. ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎజుకేషనల్ కౌన్సిల్ సూచించిన వేతనాల అమలు జరుపాలని వీరు డిమాండ్ చేశారు. భారతప్రభుత్వం ఈస్కేల్లను ఆమోదించినదని కరువు భత్యంలో హెచ్చింపు చేయాలని పెన్షన్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు తమ పిల్లలకు అన్ని సంస్థలలో ఉచిత విద్య అవకాశాలకల్పించాలనిబిహారుప్రభుత్వాన్ని కోరుతూనినాదాలుచేశారు.

భూముల స్వాధీన చట్టవిస్తరణ బిల్లు

హైదరాబాదు, డిసెంబర్ 16

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో గల భూముల స్వాధీనపు చట్టాన్ని కొన్ని మార్పులతో తెలంగాణా ప్రాంతానికి విస్తరింపచేస్తే బిల్లును రాష్ట్రశాసనసభ నేడు ఆమోదించినది.

ఈబిల్లును ప్రతిపాదించిన రెవెన్యూమంత్రి కళావెంకటరావు ప్రభుత్వం మున్ముందు సమగ్రమైన బిల్లును ప్రతిపాదింపగలదన్నారు. భారత ప్రభుత్వం నియమించిన లా కమిషన్ ఈ శాసనంతోసహా పెక్కు కేంద్ర శాసనాలతో తీసుకొనిరాదగిన మార్పులగూర్చి పరిశీలిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం శాశ్వాలిక చర్యగానే ఈ బిల్లును ప్రస్తుతం ప్రతిపాదించినదని అన్నారు.

విద్యుచ్ఛక్తి, మైనర్ ఇరిగేషన్ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యం

కేరళకన్న మన రాష్ట్రం ఎంతో మేలు

విమర్శలు మాని అభివృద్ధి కార్యక్రమాల్లోనైనా ప్రతిపక్షాలు సహకరించాలని ముఖ్యమంత్రి ఉద్బోధ

కర్నూలు, డిసెంబరు 16

"ఆంధ్ర ప్రదేశ్ అన్ని రాష్ట్రాలకంటె అన్ని విధాల అభివృద్ధి చెందడమేగాక, ఆహారోత్పత్తిలో అధికంగాను ఆలిండియాలో అగ్రస్థానం అలంకరించిన దనటంలో అతిశయోక్తి కాదు. కేరళ రాష్ట్రంకంటె ఎంతో మేలనిగూడా సవాల్ చేస్తూన్నాను" అని అన్న స్థానిక పట్టణ కాంగ్రెసు సంఘంవారు కొండారెడ్డి బురుజుదగ్గర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

కమ్యూనిస్టుల మాదిరిగా వ్యక్తిగత విమర్శలు చేసేందుకు తాను రాలేదనీ ముఖ్యంగా మన దేశ పురోభివృద్ధి ఎలా జరుగుతున్నదీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పథకాలు ఎలా అమల్లు జరుగుతున్నదీ తెల్పాలనీ భావిస్తున్నానని ఆయన ప్రస్తావించారు. ప్రతివారూ పొరపాటు చేస్తూ వుంటారు. వాటిని విమర్శించడము కంటె దేశాభివృద్ధికి తోడ్పడే పథకాలనైనా ప్రతిపక్షం వారు చేదోడు వాదోడుగా వుంటూ సహకరించాలి అని ముఖ్యమంత్రి అన్నారు.

కేరళలో జరిగిన అభివృద్ధి ఏమిటి?

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎక్కడైనా, ఎప్పుడైనా కాల్పులు జరిగినాయా? అని కమ్యూనిస్టులను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కేరళలో కాల్పులు జరిగినాయనే అభిప్రాయముతో ఈ జిల్లాలో జరిగిన హత్యలను గురించి దుష్ప్రచారం చేయడము ప్రయోజకరం కాదనీ ప్రతిసారి మాట్లాడినప్పుడంతా రష్యాను పోల్చడము, ఇండియాలో కేరళ రాష్ట్రం పొగడ్త పరిపాటైంది. కేరళలో ఏమిటి అభివృద్ధి అయినదో అని మొన్న జరిగిన దక్షిణ ప్రాంత సంఘంలో స్వయంగా వెళ్ళి చూస్తే గ్రామోద్యోగజీవితాలు ఎక్కువచేశారంటారు. అంటే ప్రజలకు కావలసిన సౌకర్యాలు వదిలి చేసిన మొదటిపని, తర్వాత 60 సంవత్సరాల వయస్సు గల కేరళమంత్రులు పెళ్ళిళ్ళు చేసుకోవడము తప్ప మరేమి అభివృద్ధి లేదు. దేశంలోని ప్రజలు ఏ పార్టీకి ఓటు చేసినా వారంతా మనదేశ ప్రజలనే అభిమానంతో చూడాలి. అందు కే మనం కేరళకు దాదాపు 5 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేసేందుకు సమ్మతించాము. భారత దేశములో మన రాష్ట్రం అధిక ఆహారోత్పత్తిలో అగ్రస్థానం లో వున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో దాదాపు 11 కోట్ల రూపాయలు మాత్రమే పన్నులు విధించాలనివుంది. కాని ప్రణాళికలలోని పనులనేగాక యింకా అధికంగా మనం ఎన్నో పనులను నిర్విహించినందులకు అదనంగా 11 కోట్ల రూపాయలను పన్నులు విధించి రాష్ట్ర పురోభివృద్ధికి పాటుపడుచున్నాము. దాదాపు పదిలక్షల టన్నుల బియ్యం యితర రాష్ట్రాలకు సరఫరాచేస్తూన్నాము అని ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి వివరించారు.

భూసంస్కరణలు

భూసంస్కరణలు ప్రవేశపెట్టాము. త్వరలో అమలుజరిపేందుకు ఢిల్లీ సమ్మతికోసం ఎదురుచూస్తూన్నాము కాని ఆదాయంలో అనగా రు. 5,400 వుండాలని మేము, రు. 3,600 వుండాలని కమ్యూనిస్టులు అయితే ప్రతి రైతు కూడా తమ బిడ్డల విద్యాభివృద్ధికి, ఆరోగ్య విషయాలకు సంవత్సరానికి పిల్లలుగల ప్రతిరైతు కనీసం అంతవ్యయం చేస్తున్నారు. అయితే ఏనాడు ప్రతివారికి ఉచిత విద్యా, వైద్య సౌకర్యాలేగాక, సరసంగా తినేందుకు తిండి, నివసించేందుకు నివాసము, ప్రతివారికి ప్రభుత్వం కలుగ

[4 వ పేజీ చూడుడు]

ఆబ్కారీ కంట్రాక్టర్ల పట్ల ప్రవర్తన

కంట్రాక్టర్ల వైఖరిపై శ్రీ ముత్తమయ్య ఆరోపణ

హైదరాబాద్, డిసెం 16

ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ కంట్రాక్టర్ల పనివారల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. ముత్తమయ్య నేడొక ప్రకటనలో ఉభయ నగరాలలోని కల్లుదుకాణాల పనివారలపట్ల కంట్రాక్టర్లు అమానుషంగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. పనివారు సమ్మెను విరమించినప్పటినుండి కంట్రాక్టర్లు పనివారిని లోకువకట్టి సంఘంలో చేరినందుకు వారిని దూషిస్తున్నారు. తమ యజమానులపై పనివారుంచిన విశ్వాసము ఫలితానికి రాలేదు. పనివారితరపున సంఘం కోర్టులో దాఖలు చేసిన పైయి ములు ఉపసంహరించబడినట్లు నిరక్షరాస్యులయిన కార్మికులనుండి కంట్రాక్టర్లు సంతకాలను పెట్టించుకొంటున్నారు.

పనివారు 1958 సెప్టెంబర్‌లో తమ డిమాండ్లను ఆమోదించాలని కోరుతూ హర్తాల్ జరిపి ప్రముఖ నాయకుల ముందు శ్రీ నేమూరి భాలరాజ్ యిచ్చిన హామీ ఫలితంగా దాన్ని విరమించారు. పనివారిపట్ల మానవత్వాన్ని ప్రదర్శించవలసిందిగా కంట్రాక్టర్లకు శ్రీ ముత్తమయ్య విజ్ఞప్తి చేస్తున్నారు లేకుంటే మళ్ళీసమరంప్రారంభము కావచ్చునట.

ప్రభుత్వం అవసరమైన ప్రజా ఋణాన్ని సేకరించగలదని

ఆర్థికమంత్రి ప్రకటన

1958-59 సప్లిమెంటరీ డిమాండ్లపై రాష్ట్ర శాసనసభలో సాధారణ చర్చ

హైదరాబాద్, డిసెంబరు 16

విద్యుచ్ఛక్తి పథకాల అమలుకు అవసరమైనచో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓపెన్ మార్కెట్‌లో ఋణాన్ని సేకరించగలదని ఆర్థికమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్రశాసనసభలో ప్రకటించారు.

1958-59 సంవత్సరపు సప్లిమెంటరీడిమాండ్లు రు.3646100 పై జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి విద్యుచ్ఛక్తి పద్దుక్రింద ఈ ఏడు బడ్జెటులో ప్రత్యేకింపబడిన మొత్తం కాక రు.50లక్షలు అదనంగా ప్రత్యేకిస్తున్నదని, ఇందు తెలంగాణాకై రు. 30 లక్షలు, ఆంధ్రప్రాంతానికి రు. 20లక్షలు అలాట్ చేయబడగలవని వివరించారు.

ప్రణాళికలో ప్రత్యేకించబడినదానికన్నా ఏటా రు. 3 కోట్ల విద్యుచ్ఛక్తి శాఖ వ్యయపరుస్తున్నదని ఇతర పద్దులలో మిగల్చబడిన డబ్బును ప్రభుత్వం ఈశాఖకుమార్చుతున్నదని 1959మార్చిలోగా రాష్ట్రంలోని అన్ని తాలూకాప్రధానస్థానాలకు విద్యుచ్ఛక్తిసరఫరా చేయ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని వీరు తెలిపారు.

సంకీర్ణ మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్ర ప్రాంతం వేరు చేయబడిన తరువాత విద్యుచ్ఛక్తి సరఫరాకై రు. 22 కోట్ల కార్యక్రమం అమలుపరచ బడినదని ఆంధ్రప్రదేశ్ ఏర్పరచబడిన తరువాత తెలంగాణాలో దాదాపు 110 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యము కలిగించబడినదని ఈ సంవత్సరములో తెలంగాణాలో మరో నూరు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని కల్పించ ఉద్దేశింప బడినదని ఆర్థికమంత్రి సూచించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇంకా ఇలా తెలిపారు:—

గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరా స్కీము క్రింద ప్రభుత్వం వెనుకబడిన ప్రదేశాలకు గూడా విద్యుచ్ఛక్తిని సరఫరాచేయసంకల్పించినది. వెనుకబడిన ప్రాంతాల విషయంలో అక్కడవిద్యుచ్ఛక్తి పథకాలపై చేయబడు పెట్టుబడుల మీద పదిశాతం రాబడి రావాలన్న నిబంధన సడలింప బడగలదు గూడా. రు. 22 కోట్ల తుంగభద్ర ఎగువకాలువ పథకానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించినది. ఆంధ్ర ప్రదేశ్ మైసూర్ ప్రభుత్వాలు ఈ పథకాన్ని రెండు స్థాయిలలోఅమలుపరచగలవు- దీనితొలిదశ అమలుకు రు. 12 కోట్లు మంజూరు చేయబడినవి. ఇక రెండవ దశ అమలుపరచబడదేమోనని వెలువరించబడే సందేహాలు ఆధార రహితములు. జిల్లా పరిషత్‌లు పంచాయత్ సమితుల నిర్మాణంద్వారా ప్రజాస్వామిక వికేంద్రీకరణపథకాన్ని ప్లానింగ్ కమిషన్ ఆహ్వానించినది.

నేటి చర్చలో పాల్గొన్న సభ్యుల్లో చాలామంది ఉత్పత్తిని అధికం చేయుటకుగ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని కోరారు. చిన్నతరహా నీటి వనరుల అభివృద్ధిపరచాలన్నారు.

ఆర్థికమంత్రి తమప్రసంగంలో ప్రభుత్వం ఈసంవత్సరం మైనర్ ఇరిగేషన్ పథకాలకు రు. 75లక్షల ప్రత్యేకించినదని ఇందు రు. 24 లక్షలు తెలంగాణాకు, రు. 51 లక్షలు ఆంధ్రప్రాంతానికి ఖర్చు చేయబడగలవని తెలిపారు. వీలైనంత అధికంగా ప్రభుత్వం హరిజనులకు గృహవసతిని కల్పింప దలుస్తున్నదని బడ్జెటులో ఈఏడు ఈనిమిత్తమయి అలాట్ చేయబడిన రు. 9 లక్షలు కాక మరో ఆరు లక్షల ప్రత్యేకిస్తున్నది అన్నారు.

చర్చలోపాల్గొన్న ఎన్.సి.శేషాద్రి (కాం) విద్యుచ్ఛక్తి పథకాలకై ప్రభుత్వం రు. 4లేక 5కోట్ల ప్రజాఋణాన్ని సేకరించాలని వ్యవసాయపు పనులకై విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని కోరారు. వి. విశ్వేశ్వరరావు (కాం) ప్రభుత్వం చెరకు సెక్సుకింద రు. 50 లక్షల సేకరించినది. ఇది చెరకు ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి వెచ్చించబడుటకు మారుగా ఇతర ప్రాంతాలరోడ్ల అభివృద్ధికి వాడబడటం శోచనీయం అని అన్నారు.

పి. వి. రాజేశ్వరరావు [కాం]తన పూర్వ నిర్ణయాన్ని అనుసరించి తెలంగాణాలోని ప్రైవేటు కళాశాలల ప్రభుత్వం స్వాధీనం చేసుకొనాలని కోరారు. జి. సూర్యనారాయణ (సో) వరదబాధితులకు ప్రభుత్వం వివిధసౌకర్యాల కల్పించాలన్నారు. కె. పున్నయ్య [కాం] వంశధారాప్రాజెక్టును ప్రభుత్వం సత్వరమే చేపట్టాలని మైనర్ ఇరిగేషన్ స్కీముల శీఘ్రగతిన అమలు జరుపుటకు ప్రతి జిల్లాకు ఇరిగేషన్ డివిజన్‌ను ఏర్పరచాలన్నారు. టి. రామచంద్రారెడ్డి[కాం] వాణిజ్య పంటలపై పన్ను రద్దు చేయాలని కోరారు. బసవమాణయ్య [కమ్యూ] పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంట్ సామర్థ్యాన్ని ప్రభుత్వం పెంపొందించాలని అన్నారు. కె. కొండలరావు [కాం] తెలంగాణాలో చిన్న నీటివనరుల అభివృద్ధి చేసిన చాలా భూమి నేర్యంలోకి రాగలదని వివరించారు. కె. రామచంద్రారెడ్డి [కమ్యూ] నల్లగొండ జిల్లాలో 650 చెర్వులు మరమ్మతులేక పడిఉన్నాయని ఇవి బాగు పరచబడిన 40 వేల ఎకరాల భూమికి నీరులభించగలదన్నారు.

ఇంకా పి. గున్నయ్య [కాం] యరకునాయుడు [సోష] టి.గోపాలకృష్ణయ్యగుప్త [కాం] పేటబాపయ్య (కాం) రంగనాథరావు (కమ్యూ) చిదంబరరెడ్డి [కాం] పి. నరసింగరావు [సో] మున్నగువారు చర్చలో పాల్గొన్నారు.

రేపు శాసన సభ సప్లిమెంటరీ డిమాండ్లపై ఓటు చేయగలదు ....—

యూసుఫ్‌గూడాలో ఖైరతాబాదు దళిత జాతీయ సంఘ అధ్యక్షుడు శ్రీ డి. నారాయణ ఆధ్వర్యమున దళిత జాతీయ సంఘ సభ్యుల సమావేశము జరిగి పి. బాలయ్య [అధ్యక్షుడు], జి రాజయ్య [కార్యదర్శి], టి. ఏ. రాజయ్య(కొత్తాధికారి) ఎన్నికైనారు.

ప్రభుత్వ విదేశాంవిధానం

రాజ్యసభ ఆమోదం

కొత్తఢిల్లీ, డిసెం 16

విదేశాంగ వ్యవహారాలపై రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని నెహ్రూ దాదాపు 95 నిముషాల ప్రత్యుత్తరాన్ని ఇచ్చినతర్వాత ప్రభుత్వ విదేశాంగ విధానానికి సభ తన ఆమోదాన్ని ప్రకటించినది.

సిలోన్‌లో ఈమధ్య జరిగిన కల్లోలాల సందర్భంగా ఒక సభ్యుడు 12 వందల మంది భారతీయులు మరణించారని విదేశాంగ వ్యవహారాల చర్చ సందర్భంగా అన్నారని వారికి ఆ సమాచారం ఏవర్గాలనుండి అందిందో కాని ప్రభుత్వం ఎరిగి ఉన్నంతవరకు ముగ్గురు భారతీయులు మాత్రమే మరణించారని ప్రధాని నెహ్రూ వివరించారు.

"సిలోన్ లోని భారతీయులలో కొన్ని దశాబ్దాల క్రితం లంకలో స్థిరపడిపోయిన తమిళులను చేర్చడం జరుగుచున్నది. కాని వారు భారత పౌరులు లేక భారత జాతీయులు కారు. ఆ కల్లోల సందర్భంగా సిలోన్ ప్రధాని ఆ దేశపు పార్లమెంట్‌లో చేసిన ప్రకటన ననుసరించి పోలీసుల కాల్పులవల్ల 44 గురు ప్రజలమధ్య జరిగిన కొట్లాటలవల్ల 116 గురు చనిపోయినారు. ఈ కలహాలు దురదృష్టకరమైనవి కాని వీరికి భారత దేశంతో సంబంధం లేదు. సిలోన్‌లోని పార్టీలు లేక గ్రూపులకు సంబంధించిన వ్యవహారమే ఇవి." అని ప్రధాని సూచించారు.

"మంత్రులు తదితరులు కొన్నిసంస్థలతో సంబంధాలను కల్గి ఉండటంపై ఈమధ్య హోం మంత్రాంగం జారీ చేసిన ఒక సర్క్యులర్‌ను భూపేశ్ గుప్తా ప్రస్తావించారు. నేడు రకరకాల సంస్థలు మంత్రులు గవర్నర్లు మున్నగు వారి శుభాకాంక్షలను పోషకత్వాన్ని కోరుచుండటంవల్ల వాని మంచి చెడుగుల గమనించనమీదటనే అట్టి సంస్థలలో సహకరించడం వాంఛనీయమని ఈ సర్క్యులర్‌లో సూచించనైనది."

నేడు వివిధఉద్దేశాలతో రకరకాల సంస్థలు సృష్టించబడుచున్నవి. అందువల్ల ఇట్టి పెచ్చరికను చేయవలసి వచ్చినది అని ప్రధాని అన్నారు-

పాకిస్తాన్‌తో సరిహద్దు సంఘటనల గూర్చి ప్రస్తావిస్తూ ప్రధాని నెహ్రూ పాకిస్తాన్ తుకేర్‌గ్రామ్‌ను ఆక్రమించినమీదట మరే భారతభూభాగాన్ని పాక్ సైన్యాలు ఆక్రమించలేదని అక్కడక్కడ చిన్నపాటి సంఘటనలు జరుగుచునే ఉన్నాయని మనం మన సరిహద్దుల సక్రమంగానే పరిరక్షించుకొంటున్నామని ఎవరైనా మన సరిహద్దుల సరిగా కాపాడుకొనడం లేదనడం సరికాదని సూచించారు.

ప్రదర్శనల్ని నిర్వహించే అనుమతి అందరికీ యివ్వరాదని రంగారెడ్డి

హైదరాబాదు, డిసెంబరు 15

ఎగ్జిబిషన్ సొసయిటీ అధ్యక్షుడైన హోంమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి నిన్న అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రదర్శనల్ని ఏర్పాటుచేయడంలో వ్యక్తులు, సంస్థలకు అనుమతినివ్వడంలో పోలీసులు కొంత జాగ్రత్తను తీసుకొంటారని అన్నారు.

ప్రతివారికీ ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతినిస్తే వీటివల్ల ప్రజలకు మంచి అభిరుచికలగదని నవాబ్ లియాకత్‌జంగ్ అన్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు.

ఈ సలహా సంఘ సమావేశానికి శ్రీయుతులు గోపాలరావు ఎక్బోటె, వినాయకరావు విద్యాలంకార్, విజయరంగం నాయుడు, కె.ఎం.ఉన్నితన్, ఆర్. ప్రసాద్, రామలాల్, జనరల్ శ్రీ నగేశ్, నర్సింగరావు మాన్యీ హాజరైనారు. ప్రదర్శనాన్ని జయప్రదంచేసే మార్గాలను గురించి వారు పరిశీలించారు.

చైనా ప్రజారిపబ్లిక్ అధ్యక్షస్థానం

పదవీకాలం పూర్తితో తిరిగి నిలబడకుండుటకు మావ్ నిర్ణయం

పెకింగ్, డిసెంబర్ 16

చైనా ప్రజా రిపబ్లిక్ అధ్యక్షస్థానానికి ఈ సంవత్సరాంతంతో తమపదవీకాలం పూర్తి అయిన తర్వాత తిరిగి నిలబడకుండా ఉండుటకు మావ్ సేటుంగ్ నిర్ణయించుకొన్నారు.

మావో తీసుకొన్న ఈనిర్ణయాన్ని గత బుధవారం కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఆమోదించినదని ఉప ప్రధాని విదేశాంగమంత్రి అగు చెన్ ఇ అధికారికంగా ప్రకటించారు. మరో స్థానాన్ని ఎవరు ఆక్రమించేది ఇంకా వెల్లడి కాలేదుకాని మావో మాత్రం కమ్యూనిస్టుపార్టీ చైర్‌మన్‌గా ఉండగలరని చెప్పబడుచున్నది. 1954 లో మరో నాలుగు సంవత్సరాల కాలానికి ప్రజాచైనా అధ్యక్షునిగా ఎన్నికయినారు. వీరివయస్సు 65 సంవత్సరాలు. ఈ స్థానానికి మార్షల్ చుటె ప్రస్తుత ఉపాధ్యక్షులు లేక లుషాల్‌చి చైనా పార్లమెంట్ అధ్యక్షులు ఎన్నికగాలరని తలచబడుచున్నది వచ్చే నెల జరుగనున్న నేషనల్ పీపుల్స్ కాంగ్రెసులోగాని ఈ ప్రధాన పదవికి అభ్యర్థి నిర్ణయం జరుగబోదు. .....

పోచంపాడు ప్రాజెక్టు

హైదరాబాద్, డిసెంబరు 16

తెలంగాణాలో పోచంపాడు వద్ద గోదావరిపై రు. 118 కోట్ల వ్యయంతో నిర్మింపబడవలసిన బహుళ ప్రయోజనాత్మక ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నదని నేడు రాష్ట్ర శాసన మండలిలో ఆర్థిక మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టు గూర్చి పరిశీలనలు త్వరలో పూర్తి చేయబడి కేంద్ర జల విద్యుత్ కమిషన్‌కు రిపోర్టు పంపబడగలదన్నారు.

సప్లిమెంటరీ డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి ఈ అంశాన్ని వెల్లడించారు. .....

బస్సులు ఢీకొని 60 మంది పిల్లలకు గాయాలు

వైగాన్, డిసెం 16

ఎదుటి వస్తువులు కనిపించజాలనంత దట్టంగా మంచు కురిసినందున వైగాన్ [ఇంగ్లాండ్]లో రెండు స్కూలు బస్సులు ఢీకొని 60 మంది పిల్లలు గాయపడ్డారు చుట్టుప్రక్కల ఇండ్లకు చేర్చి వారికి ప్రథమ చికిత్స చేశారు.

ఇండియాలో చమురుగనుల అన్వేషణ

మన అన్వేషణలు ఫలవంత మౌతున్నాయని శ్రీ మాలవీయ

కొత్తఢిల్లీ, డిసెం 16

కాంబేవద్ద నూనె నిల్వలకై అన్వేషణ జరిపిన భారత భూతత్వ పరిశీలకులు ఈ ప్రాంతంలో నూనె నిల్వలు బాగానే లభించగలవని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు.

నేడు లోకసభలో "భారతదేశంలో చమురుగనుల పరిశోధన"పై గనులు నూనెశాఖలమంత్రి ఒక ప్రకటనచేస్తూ పై విధంగా సూచించారు.

బరోడా ప్రాంతంలో నూనెకై జరుపుచున్న అన్వేషణలో తాజాగా అందిన సమాచారాన్నిబట్టి అక్కడ త్రవ్వబడిన 18వ బొరియనుండి గ్యాస్ మరియు నూనెవస్తున్నది. ఇందువల్ల ఇక్కడ వాణిజ్య ప్రాతిపదికపై బాగా నూనెను తీయవచ్చునని పెద్దమొత్తంలో చమురు లభించగలదని నిపుణులు భావిస్తున్నారు.

కాంబేవద్ద రెండవ బావి త్రవ్వకానికై స్థల నిర్ణయం జరిగినదని గనులశాఖమంత్రి మాలవీయ తెలిపారు. రుమేనియా రష్యాల సహాయంతో మరికొన్ని డ్రిల్లింగ్ యంత్రాలు తెప్పించబడుచున్నవని ఇందువల్ల చమురుగనుల అన్వేషణకృషినిమరింత తీవ్రంచేయవచ్చునని వీరుసూచించారు. వచ్చే ఏప్రిల్ నుండి సంవత్సరంలోగా లూనెట్ ప్రాంతంలో 9 బావుల త్రవ్వవచ్చును. 15,16 మాసాలలోగా ఈ ప్రాంతంలో నూనె ఎంత లభ్యమయ్యేది తెలియగలదు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

రోడ్డుట్రాన్సుపోర్టు కార్పొరేషన్

కొంత పెట్టుబడిని పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెం 16

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు రాష్ట్రశాసనసభలో శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ స్టేట్ రోడ్డురవాణా కార్పొరేషన్‌లో కొంతపెట్టుబడిని పెట్టడానికి భారత ప్రభుత్వం అంగీకరించినదని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం వాహనాలు, భవనాలు, యంత్రాలు, పరికరాల రూపంలో యింతవరకూ కార్పొరేషన్‌కు 227 లక్షల 70 వేల పెట్టుబడిని పెట్టినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

సరకుల రవాణా

అదేసభ్యుని మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ భారతప్రభుత్వం సూచించిన మార్గంలో వస్తువుల రవాణాకు సహకార సంఘాల్ని నెలకొల్పడానికి ప్రభుత్వంనిర్ణయించినదని వెల్లడించారు. అయితే దానికి కావలసిన మొత్తం ఖర్చును కేంద్రంయిస్తేనే అలా జరుగుతుంది. భారత ప్రభుత్వ సమాధానంకొరకు వేచిఉన్నామని ఆయనన్నారు.

బీదలకు న్యాయ సహాయం

న్యాయశాఖామంత్రి శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడు గత న్యాయమంత్రుల సమావేశంలో బీదలకు ఉచితంగా న్యాయ సహాయంచేసే పథకం పరిశీలించబడిందా లేదా అని అడగబడిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ విషయాన్ని వెల్లడించడానికి నిరాకరించారు- ఈ విషయమై రాష్ట్రప్రభుత్వ సూచనలకు భారత ప్రభుత్వం యిచ్చిన సమాధానాన్ని వెల్లడించడానికి కూడ ఆయన నిరాకరించారు- ముఖ్యమంత్రి జోక్యం కల్గించుకొని ప్రస్తుతం బీదలకు లీగల్ సహాయంచేయబడుతున్నదన్నారు- దానిని విస్తృతం చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది-

వ్యవసాయ కూలీల వేతనం

రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల్ని నిర్ణయించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించినదని కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. అది గత జూలైలో నెలకొల్పబడింది. ఈసంవత్సరాంతంలోగా తన సిఫార్సుల్ని అందజేయగలదని ఆశించబడుతున్నది. కమిటీలో యజమానులు, కూలీల ప్రతినిధులకు తగు ప్రాతినిధ్యం యివ్వబడింది.

నిరుద్యోగుల రిజిస్ట్రేషన్

1957లో రాష్ట్రంలోని వివిధ ఎంప్లాయిమెంటు బ్యూరోలలో 1,15,061 మంది దరఖాస్తుదారులు రిజిష్టరు చేయబడినట్లు కార్మికమంత్రి ఒక కమ్యూనిస్టు సభ్యుని ప్రశ్నకు జవాబిస్తూ సమాధానం చెప్పారు. అందులో 9,926 గురికి ఉద్యోగాలు కల్పించబడినవి.

ప్రత్యేక రైల్వే జోన్

కమ్యూనికేషన్లమంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే

[4వ పేజీ చూడుడు]

ధాన్యాల టోకువ్యాపార నిర్వహణ

వివరాలు తయారైన వెంటనే అంతిమ నిర్ణయం గైకొంటామని లోకసభలో థామస్

న్యూఢిల్లీ, డిసెం 16

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించడానికి సంబంధించిన పథకం వివరాలను గురించి అందుకు ఏర్పాటైన కమిటీ నివేదిక అందిన పిమ్మట అంతిమ నిర్ణయం గైకొనబడుతుందని నేడు లోకసభలో శ్రీ మహేశ్వర నాయక్ ప్రశ్నకు ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ-ఎం- థామస్ ప్రకటించారు.

ప్రభుత్వం ధాన్యాల టోకువ్యాపారం నిర్వహించడం ఒక్కటే ధరల స్థిరీకరణకు మార్గమని భావించినందున యీ నిర్ణయం గైకొనబడిందని ఆయన చెప్పారు. సన్నకారు రైతులకు రక్షణ కల్పిస్తూ గిట్టుబాటుధరలు ఏర్పాటు చేయడానికి యీ పథకం అవకాశం కల్పించగలదని కూడా ఆయన తెలిపారు.

అయితే ధాన్యసేకరణకు ఖర్చు ఎంతవుతుందన్న విషయం ఇప్పుడే చెప్పజాలమన్నారు

ధాన్యం టోకు వ్యాపారస్తులు హడ్తాళ్ళు, ప్రాతికూల్యాలపట్ల ప్రభుత్వం ఏమి చర్యతీసుకుంటుందన్న విషయమై జవాబిస్తూ ఆహారమంత్రి శ్రీ ఎ.పి. జైన్ ప్రభుత్వ పథకం ఆవశ్యకతను వారికి నచ్చజెప్పడానికి శత విధాల ప్రయత్నిస్తామన్నారు.

వివరాలు తయారైన తర్వాత పథకం ఎలా అమలు పరచాల్సిందీ రాష్ట్రాలకు తెలియజేస్తామని శ్రీ జైన్ శ్రీ భూపేశ్‌గుప్త ప్రశ్నకు జవాబిచ్చారు.

QUALITY DYEING by Expert From BOMBAY

Fashions ELECTRIC DRY-CLEANERS

KINGSWAY, PARKLANE, RESIDENCY, NAMPALLY, NAYAPUL, KACHIGUDA

మంచి అవకాశము!

అమ్మకం విరివిగా జరుగుచున్నది. త్వరపడి కొనండి.

గొప్ప తగ్గింపు ధరల అమ్మకం

11.12-58 నుండి 31-12-58 వరకు

తగ్గింపు 6¼ శతి నుండి 37½ శతి వరకు

కంచి, బనారసు, బెంగుళూరు, మైసూరు, కతాన్, షిఫాన్, నైలాన్ చీరెలు.

మరియు

అన్నిరకాల ఆర్టు, సిల్కుచీరెలు, రవికెలు, కణుముల పైనమాత్రమే

బి. వెంకయ్య

(బెజుగం వెంకయ్య)

కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఫోన్: 6848.

Laxmi & Co.

ప్రెసిడెంట్

What more can you say about a pen?

ఇది, మృదువుగాను దృఢముగాను వుండి చిరకాలము మన్నుతుంది.



PRESIDENT
FOUNTAIN PEN
Sold Everywhere
25

రింగుడీన్
మెంటు - లోషను
తామర ఎక్జిమా, గజ్జి, మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 ఏండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అమోఘమైన చికిత్స.
తయారు చేసినది.
జోన్ కెమికల్ కంపెని
88 సి. న్యూ ప్రభాదేవిరోడ్,
బొంబాయి - 3

రెడ్డి అండ్ కో.
స్థాపితము 1920
రిజిష్టర్డు
శ్రీకృష్ణాశ్రమము
గోపాలపురం H.O.
బూర్పునోదావరిజిల్లా
బాల్య, మేహపొడు, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
కేట్లాగుసలహా ఉచితం.
బ్రాంచి ఆఫీస్
3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్.

చిన్నపిలలకు ఇష్టమైనదీ ఆరోగ్యవంతంగా చేయునది
జీపలా బాలామృత్ మరియు
జీపలా గ్రాయిప్ వాటర్

17 వ సంయుక్త వారము
ఆర్ ఆర్. పిక్చర్సువారి
కార్తవరాయని కథ
దైవేచ్ఛకు.... రామన్న
సెలక్టు
బొల్లారం
[కన్నాటకఫిల్మ్స్ విడుదల]
(Trupix)

విళంబి సం॥ మార్గశిర శు॥ సప్తమి
సా 4-24 పూ భా పూర్తి
వ వ 12-18 మొ 1-53 వరకు
[శాలివాహన శకము: 26-9-1880]
1958 డిసెంబర్ 17 బుధవారము

ఉన్నవి రెండే చేతులు

"భగవంతుడు మానవునకు రెండు చేతులను మాత్రమే యిచ్చెను గాని మూడవది యివ్వలేదు. కాంగ్రెసువారు ఒక చేతిని ఎన్నికలను స్వాధీనములో నుంచుకొని ప్రభుత్వములోనికి యోగ్యులైనవ్యక్తులను పంపుటకును, రెండవ చేతిని ప్రభుత్వము ద్వారా నిర్మాణ కార్యక్రమములను నిర్వహించుటకును ఉపయోగించుకొనుచుండ ఇకమూడవ చేతిని యెక్కడినుండి తేగలరు?"

-- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 17
బుధవారము

శ్రీ నెహ్రూ హెచ్చరిక

రాజ్యసభలో మన విదేశాంగ విధానము మీద చర్చజరిగిన సందర్భములో పాకిస్తాన్‌తో మన సంబంధాల విషయమై పలువురు సభ్యులు ప్రస్తావించి యున్నారు. పాకిస్తాన్‌లో సైనిక ప్రభుత్వము యేర్పాటు, ఆపిమ్మట పాకిస్తాన్ పాలకులు చేయుచున్న ప్రసంగాలు, ఆందోళనకు సహజముగా కారణ భూతమగుచున్నవి. ఈ ఆందోళన, రాజ్యసభలో మాట్లాడిన సభ్యుల ప్రసంగాలయందు గోచరించుచున్నది.

పార్లమెంటరీ ప్రజాస్వామికానికి, సైనిక ప్రభుత్వానికి ఉత్తర దక్షిణాలకుమధ్యనున్నంత దూరముకలదు. కావున, పొరుగు రాజ్యాలలోని సైనికనియంతృత్వ శక్తులను మనము విస్మరించజాలము. ప్రపంచ చరిత్రలోనిసైనిక నియంతృత్వ పరిణామాలను పరిశీలించినప్పుడు, వారి విషయమై అప్రమత్తతతో నుండవలసిన అవశ్యకత స్పష్టముగా కనుపించుచున్నది. విశేషించి ఇటువంటి నియంతృత్వాలకు విదేశాల ఆయుధ సహాయము సమృద్ధిగా లభించుచున్నప్పుడు పొరుగు రాజ్యాలు మరింత జాగ్రత్తతో నుండవలసి యుండును.

పాకిస్తాన్ సైనిక నియంతల ప్రసంగాలు అత్యంత ఆశ్చర్య జనకములుగా నున్నవి. ప్రపంచములో పాకిస్తాన్‌ను యేకాకిగా చేయవలెనని భారతదేశము కృషి చేయుచున్నదనిజనరల్ అయూబ్ ఖాన్ ఒక ఉపన్యాసములో ఆరోపణ గావించియున్నారు. ఈఆరోపణ నూటికి నూరుపాళ్ళు అబద్ధము. బాధ్యత గలవారు ఉన్నత పదవులలో నున్నవారు, దేశభవిష్యత్తుకు రూపురేఖలు దిద్దగలిగిన స్థానాలలో నున్నవారు ఇటువంటి అసత్యాలు చెప్పుట అత్యంత శోచనీయము. భారత దేశము సరిహద్దు సంఘర్షణలను ప్రోత్సహించుచున్నదనిమరొక ఆరోపణ జనరల్ అయూబ్ ఖాన్ చేసియున్నారు. ఈ ఆరోపణకూడ పూర్తిగా అబద్ధము. తప్పుల తడకలతో, అసత్యఆరోపణలతో, ఉద్రేకాలను ఉప్పొంగచేయు నిమిత్తము ఉపన్యాసాలు గావించుట వలన సమస్యలు పరిష్కారము కాజాలవు.

ఈమధ్య జనరల్ అయూబ్ ఖాన్ గావించిన ఉపన్యాసాలు అనేక అనుమానాలకు కారణభూతమగుచున్నవి ఈ ఉపన్యాసాల వెనుకనుండి యేవేవో ఉద్దేశాలు తొంగిచూచుచున్నవి. ఈ సందర్భమున రాజ్యసభలో చేసిన ప్రకటనయందు భారత ప్రధాని శ్రీజవహర్లాల్ నెహ్రూ భారతదేశ విధానమును చాలా స్పష్టముగా తెలిపి యున్నారు. భారతదేశానికి యెటువంటి దురుద్దేశాలులేవు. భారతదేశము సర్వదా సుహృద్భావము నేప్రకటించినది. భారతదేశము సర్వదా శాంతినే కోరుచున్నది. ఇందుకు విరుద్ధముగా పాకిస్తాన్ వ్యవహరించుచు, సైనిక కూటాలలో చేరి, విదేశాల ఆయుధ సహాయమును స్వీకరించుచు, కయ్యానికి కాలుదువ్వు ఉపన్యాసాలను గావించు చున్నది. పాకిస్తాన్ తొందరపడి వ్యవహరించినచో అందువలన కలుగు ఫలితాలకు పూర్తి బాధ్యతను వహించవలసి యుండును. కాశ్మీరుమీద యెటువంటిదురాక్రమణజరిగినప్పటికిని అది సమస్త భారత దేశముమీద దురాక్రమణగా భావించి, అందుకు భారత దేశము తగిన సమాధానము చెప్పగలదని శ్రీ నెహ్రూ చేసిన హెచ్చరిక మిక్కిలి సమంజసమైనది. ఈ హెచ్చరికను సమస్త భారతీయులు ఏకకంఠముగా బలపరచుచున్నారు.

అభివృద్ధి కేంద్రాల క్లబ్బుల్లో పేకాటలు!

వేరే విజ్ఞానం రైతులకు లభించడంలేదని ఆళ్ళగడ్డ టి. సి. సి. కార్యదర్శి వివరణ

ఆళ్ళగడ్డ, డిసెం 16

ఆళ్ళగడ్డ తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. శేషాద్రిగారు ఆళ్ళగడ్డ తాలూకాలో వేరుసెనగ, మిరప, పసుపు పంటలు చాల దెబ్బతిన్నట్లు వ్రాస్తున్నారు. గత రెండు సంవత్సరాలనుండి వేరుసెనగపై వేస్తున్న అదనపు పన్నును, శిస్తును వాయిదా వేయుమని రైతులు మొరపెట్టుకొన్నా ప్రభుత్వం అంగీకరించలేదట.

ఇంతేకాక వ్యవసాయాధికారులు రైతులకు సలహాలు, రసాయనిక ఎరువులను ఎలా ఉపయోగపెట్టేది, నిష్పాక్షికంగాసక్రమంగాపంచేందుకుసహాయపడడంలేదనీ శాసనసభ్యుల ద్వారా వ్యవసాయశాఖ వారు సహకరించేందుకు, రైతు సంఘాలద్వారా రైతులకు పనిముట్లు యిచ్చేందుకు ప్రయత్నించాలనీ ఆయన సూచించారు

తర్వాత అభివృద్ధి కేంద్రంలోఉండే ఉద్యోగస్థులు సాంఘిక అభివృద్ధి పథకాలలో చూపించే ఆసక్తి వ్యవసాయంలో చూపించలేకున్నారనీ కేవలం ఉపన్యాసాలు, డ్రిల్లులో "జపాను వరిసాగు" అని వ్రాసుకోడమే కాని వారికి రోటరీ క్లబ్‌లు. వినోద కార్యక్రమాల పైనున్నశ్రద్ధపథకాలపైనాలేదనీ టి-సి-సి కార్యదర్శి వారాలు క్లబ్‌లను ఏర్పాటుచేసి పేకాటలను ప్రవేశపెట్టి సోమరులుగా తయారు చేయడమేగాని విజ్ఞానాన్ని కలిగించడములేదని కేవలం ఉద్యోగస్థులతో పాటు, రైతులుకూడావృథాగా కాలాన్ని వ్యయం చేయకూడదనీ ప్రభుత్వం వారు క్లబ్‌లలో పేకాటలను ఆడకుండా నిషేధించాలనీ ఈ నాడు ఇతరత్రాకంటే ఈ క్లబ్‌లలోనే ఎక్కువ డబ్బు జూదానికి పాడుచేయబడుతున్నదనీ శ్రీ ఆర్. వి. శేషాద్రి వ్రాస్తున్నారు.

చింతలబస్తీలో దళితజాతీయ సంఘ సభ్యుల సమావేశము

జరిగి ఆర్-అంజయ్య [అధ్యక్షుడు], జి-ఎన్-బాల్‌రాజ్ [కార్యదర్శి], కె-కృష్ణ [కోశాధికారి]గా ఎన్నికైనారు.

ఇటలీనుండి ఇండియాకు పాతకారులో పర్యటన

హైదరాబాదు, డిసెం 15

పెషోర్ అల్బర్టో, పియొలటీ గిలియానో అను ఇద్దరు ఇటలీ దేశస్థులు జాయస్ మిఫ్మన్ అను ఒక అమెరికన్ మహిళతోకలిసి 1930 మోడల్ ఫియట్ కారులో ఇటలీనుండి ప్రయాణంచేసి ఇండియాకు చేరుకున్నారు. వీరు మూడు దినాల క్రితం హైదరాబాద్ వచ్చారు. ఇక్కడినుండి బొంబాయికి వెళ్ళారు. వీరిలో గిలియానో పత్రికా రచయిత, జాయస్ మిఫ్మన్ లాయరు.

ఫియట్ కంపెనీ 28 సంవత్సరాల క్రితం తాము వాడుతున్న కారును తయారుచేసిన టోరినో నగరంనుండి యీ ముగ్గురూ సెప్టెంబరు 1న బయలుదేరారు. యుగోస్లావియా, గ్రీసు, టర్కీ, సిరియా, ఇరాక్, ఇరాన్, ఆఫ్గనిస్థాన్, పాకిస్తాన్ దేశాలమీదుగావీరు అక్టోబరు 24న ఢిల్లీ చేరారు. ఒకటిన్నర మాసాల్లోను వీరా కారులో 18000 మైళ్ళు ప్రయాణం చేశారు.

ఢిల్లీకి చేరిన అనంతరం కొన్ని వారాలక్రితం వీరు భారతదేశ పర్యటన ప్రారంభించి కాశీ, కలకత్తా, మద్రాసు, మధుర, క్విలన్, త్రివేండ్రం కొచ్చిన్‌లను దర్శించి హైదరాబాద్ చేరారు. వీరుబొంబాయిలోనిఫియట్ మ్యూజియంలో తమ కారును వదిలివేసి విమానంలో ఇటలీకి తిరిగి వెళ్ళుతారు.

వీరు ఇటాలియన్ "ఓల్డు కార్ క్లబ్" కు చెందినవారు. పాతకారు కూడా ఎంత బాగా పనికివచ్చి కఠోర ప్రయాణాలకుకూడా ఆగ గలిగిందో చూపడానికి ఉద్దేశిస్తూ వీరు కావించిన యీ పర్యటనపై జర్నలిస్టుగిలియానో ఒక గ్రంథం వ్రాయనున్నాడు.

ఫియట్ 1930 మోడల్ కారులో వీరు ప్రయాణం చేయడం చాల విశేష విషయం ఆ కారు ఏ ముక్క కా ముక్క ఏ క్షణంలో ఊడిపోతుందో అన్నట్లున్నప్పటికీ-చెవులు చిల్లులు పడే శబ్దం చేస్తున్నప్పటికీ-మిగతా కార్లవలెనే అన్ని విధాలా ప్రయాణార్హతను కలిగి ఉండడం గమనార్హం.

(మా-వి)

డా॥ చెన్నారెడ్డి సస్పెన్షన్

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్, డిసెం 16

కాంగ్రెసు భిన్నవాదుల ముఠా నాయకుడు డా॥ ఎం. చెన్నారెడ్డిని తీవ్రక్రమ వ్యతిరేక ప్రవర్తనకుగాను సంస్థనుండి సస్పెండు చేయాలని నిన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది ఈ నిర్ణయం ప్రకారం డా॥ చెన్నారెడ్డికి సంజాయిషీ నోటీసు జారీ చేయబడుతుంది.

నిన్న జరిగిన ప్రదేశ్ కార్యవర్గ సమావేశానికి మొత్తం 27 గురికి 20 మంది హాజరయ్యారు. హాజరైన వారిలో శ్రీయుతులు ఎన్. సంజీవరెడ్డి, కె. వి. రంగారెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, జె. వి. నరసింగరావు, ఎస్-బి-పి- పట్టాభిరామారావు, డి. సంజీవయ్య మున్నగు వారున్నారు.

పి-సి-సి అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత వహించి సంస్థలో క్రమశిక్షణను అమలు జరుపవలసిన ఆవశ్యకతపై జిల్లా కాంగ్రెసు కార్యకర్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలను తెలియజేశారు.

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం మీద సంస్థమీద బహిరంగంగా ధ్వజమెత్తుతూ భిన్నవాదులు యీ మధ్య డా॥ చెన్నారెడ్డి నాయకత్వాన జరిపిన సమావేశమూ, ఆ సమావేశంలో కావింపబడిన ప్రసంగాల దృష్ట్యా ప్రదేశ్ కార్యవర్గం నిన్న చర్చలు జరిపి డా॥ చెన్నారెడ్డిని సస్పెండు చేయాలని నిర్ణయించింది భిన్నవాదులపై చర్యతీసుకోడంలో ఇకే మాత్రం తాత్సారం చేయరాదని పలువురు అభిప్రాయాలు వెల్లడించారు. అభిప్రాయభేదాలున్నప్పటికీ కాంగ్రెసు వారికీ, కాంగ్రెసు శాసనసభా పార్టీకి విధేయతను ప్రకటించిన వారి అభిప్రాయాలను కూడా నిన్న ప్రదేశ్ కార్యవర్గం గమనించి వారిఅభిప్రాయభేదాలన్నీ క్రమశిక్షణానుగుణంగా స్నేహ పూర్వక సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకోడానికి అన్ని అవకాశాలూ కల్పించబడాలని నిర్ణయించింది.

కాంగ్రెసులోకి చేర్చుకున్న ఎం-ఎల్-సిలు

కాంగ్రెసు శాసనసభాపార్టీ కార్యవర్గం తీర్మానాన్ని కూడా ప్రదేశ్ కార్యవర్గం పరిశీలించి యీ దిగువ శాసనమండలి సభ్యులను కాంగ్రెసులో చేర్చుకుంటూ నిర్ణయించింది

శ్రీయుతులు: బి ఎన్ రెడ్డి, మామిడిపూడి ఆనందం, జి.రంగారావు నాయుడు, కె. మనోహరరావు, ఎస్-బి-పి-బి-కె సత్యనారాయణ, నివర్తి వెంకటసుబ్బయ్య, బిక్కి వి వెంకటరత్నం, పి. వెంకట్రావు, కడప రామసుబ్బమ్మ, ఇల్లిందల సరస్వతీదేవి, జి. సుబ్బరాజు.

పి సి-సి-కి నామినేషన్లు

ఆలిండియా కాంగ్రెసు కమిటీ ఆమోదించిన ఆయా సంస్థల ప్రతినిధులుగా దిగువవారిని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి నామినేట్ చేస్తూ కూడా నిన్న కార్యవర్గం నిర్ణయించింది.

కుమారి అనిస్ ఫాతిమా (ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు మహిళా శాఖ), బి-ఎన్-రెడ్డి (లలితకళలు), జీలని (ఒలింపిక్ అసోసియేషన్).సత్యనారాయణ (సేవాదళ్). మాధవరావు అన్వారీ (హైదరాబాద్ కేంద్రీ సహకార యూనియన్), తోట రామస్వామి (ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ సహకార బ్యాంకు), ఎస్. నాగప్ప (హరిజన సేవక సంఘం), ఐ. వీరభద్రరావు (చేనేత కార్మికులు).

ప్రదేశ్ కాంగ్రెసు పత్రిక "ఆంధ్రశ్రీ"కి వీలైనంతమంది చందా దారుల్ని చేర్పించాల్సిందిగా అధీన సంస్థలు కోరబడ్డాయి.

ఈ మారు ప్రదేశ్ కార్యవర్గం డిసెంబరు 30న మచిలీపట్నంలో సమావేశమౌతుంది. సర్వసభ్య సమావేశం డిసెంబరు 31న, జనవరి 1న కూడా జరుగవచ్చునని తెలుస్తున్నది.

డా॥ చెన్నారెడ్డి వ్యాఖ్యానం

తనను కాంగ్రెసునుండి సస్పెండ్ చేయడానికి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తీసుకున్న నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ డా॥ ఎం. చెన్నారెడ్డి ఇదేమీ తనకు ఆశ్చర్యకరం కాదన్నారు. ప్రస్తుత వ్యవస్థ దృష్ట్యా ఇంతకన్నా జరిగేదికూడాలేదని ఆయన పేర్కొన్నారు,

ఈ చర్యవల్ల తమ దృక్పథంలో న్యాయం వెల్లడి కాగలదనీ తామాదృక్పథాన్నే అనుసరించి ముందుకు పోతామనీ కూడా డా॥ చెన్నారెడ్డి తెలిపారు.

ఉర్దూ మనదేశంలో పుట్టిపెరిగిన భాషే

గవర్నర్ శ్రీ సచార్ సమర్థన

హైదరాబాదు, డిసెం 16

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ నిన్న సాయంత్రం లేడీ హైదరీక్లబ్‌లో ఐదవ అంతరకళాశాల ఉర్దూ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ వర్షియా అరబిక్ భాషలు భారత దేశంలో జన్మించి ఉండకపోవచ్చునుగాని ఉర్దూభాష మాత్రం యిక్కడే పుట్టిపెరిగిందన్నారు. అందువలన ఉర్దూభాషాభివృద్ధివ్యతిరేకించిలాభం లేదన్నారు. తమ పిల్లలకు మాతృభాషలో విద్యాభ్యాసం జరిగే ఏర్పాటును ప్రతివారు కోరుతారనీ, అది వారిహక్కనీ గవర్నర్ అన్నారు.

త్రిమూర్త్యాత్మకుడు శ్రీ కళా వెంకటరావు!

శాసనమండలిలో శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ఉపమానం

హైదరాబాద్, డిసెం 16

రాష్ట్ర శాసన మండలిలో శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య [కాంగ్రెసు] రెవెన్యూమంత్రి శ్రీకళా వెంకట్రావును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరశక్తులుగల త్రిమూర్త్యాత్మకునిగా వర్ణించారు.

ప్రభుత్వ భూముల పంపిణీ విషయమైగల నిబంధనలను గూర్చి ఆయన ప్రసంగిస్తూ అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిని యీక్లిష్టమైన భూమి సమస్యను పరిష్కరింపజూసినందుకు శ్రీ కళా వెంకట్రావును అభినందించారు. ఇలా శ్రీ వెంకట్రావు సృష్టికర్త అగు బ్రహ్మగానేగాక పేదలకు భూములిచ్చి వారిని కాపాడుతూ స్థితికారుడగువిష్ణువులెఱిమించారనీ, భూస్వామ్యాన్ని రద్దుపరిచి లయకారుడు శివునివలె కూడా వ్యవహరిస్తున్నారని శ్రీ వెంకట సుబ్బయ్య ఉపమించారు.

ఇండోనీషియా సైనిక అధికారులతో రాష్ట్రపతి రహస్య సమావేశం

రాజ్యసభలో ఒకవార్తపై ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెం 16

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ తన ఇండోనీషియా పర్యటన సందర్భంగా బాండుంగ్‌లో అఖిల ఇండోనీషియా సైనికాధికారుల రహస్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారని ఒక ఢిల్లీపత్రికలో వెల్వడిన వార్తపై నిన్న రాజ్యసభలో చర్చ జరిగింది.

శ్రీ ఆర్. పి. సిన్హా [పి. ఎస్. పి-బిహార్] యీ వార్తను పేర్కొని ఇలా పాల్గొనవచ్చునని రాష్ట్రపతికి భారతప్రభుత్వం సలహాఇవ్వడం చాల పొరబాటనీ దేశాధిపతిగా రాష్ట్రపతి ఇతరదేశాల వ్యవహారాల్లో కల్పించుకోడం కూడదనీ అన్నారు.

ప్రధాని నెహ్రూ జవాబిస్తూ తనకీ వార్తవిషయం తెలియదనీ అలాంటి రహస్య సమావేశంలో పాల్గొనాలని ఎన్నడూ భారతప్రభుత్వం రాష్ట్రపతికి సూచించబోదనీ అయినా రాష్ట్రపతి అలా పాల్గొన్నారన్న విషయం తాను నమ్మజాలకున్నానని అన్నారు.

అప్పుడు రాజ్యసభకు అధ్యక్షత వహించిన శ్రీ వి. ఎస్. సప్రూ పత్రికల్లో వచ్చినదంతా నిజం కావాలని ఎక్కడాలేదని పేర్కొని తర్వాత అంశాన్ని చేపట్టారు.

కళల అభివృద్ధికి ప్రజలే పూనుకోవాలి

పూర్వ కాలంలోని రాజులు, జమీందార్ల స్థానాన్నివారాక్రమించాలని శ్రీ బూర్గుల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెం 16

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు మొన్న సాయింత్రం యిక్కడికి 45 మైళ్ల దూరంలోగల రంగారెడ్డిగూడెంలో వేద వేదాంగ సంస్కృత పాఠశాల గ్రంథాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ ఫ్యూడల్ వ్యవస్థలోనికి వలెగాక యిప్పుడు సమాజ విద్యా, సాంస్కృతిక పురోగమనానికి ప్రజలే పూనుకోవాలని అన్నారు.

శ్రీ బూర్గుల పేర యీ పాఠశాల మూడు మాసాల్రకితం సంస్కృత విద్యా కేంద్ర కౌన్సిల్ (హైదరాబాద్) చే నెలకొల్పబడింది. 46 గురు విద్యార్థులున్నారు. ప్రస్తుతం యీ పాఠశాల ఆ గ్రామంలోని రామాలయంలో ఏర్పాటు చేయబడింది

రంగారెడ్డిగూడెం కేరళ గవర్నర్ జన్మస్థానమైన బూర్గుల గ్రామం ప్రక్కన ఉన్నది. అది షాద్‌నగర్ నియోజకవర్గంలోనిది. అక్కడినుండే 1952 లో ఆయనహైదరాబాద్ శాసనసభకు ఎన్నికై ముఖ్యమంత్రి అయినారు.

ఆ పాఠశాల భవననిధికి శ్రీ బూర్గుల రు. 100 ను విరాళమిచ్చారు.

శ్రీ బూర్గుల యీ సందర్భంలో ప్రసంగిస్తూ తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో 27 సంస్కృత పాఠశాలలు నెలకొల్పబడటం తనకు సంతోషాన్ని కల్గించినదన్నారు.

పాత ఫ్యూడల్ వ్యవస్థ క్రింద రాజులు, జమీందారులు సంస్కృతి, కళల అభివృద్ధికి దోహదంచేసేవారు కొత్త ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే రాజులు, జమీందార్ల స్థానాన్ని స్వీకరించాలి.

తెలంగాణలో భాషాభివృద్ధి యిప్పుడు చాల కృషి జరుగుతున్నదని ఆయనన్నారు- కేరళతో పోల్చితే యిక్కడ అక్షరాస్యుల శాతం చాల తక్కువ. కేరళలో 85 శాతంకాగా యిక్కడ 15 శాతమే ఉన్నది.

విద్యాభివృద్ధికి తోడ్పడే ఏ కృషినైనా ప్రజలు సమర్థించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వం మాత్రమే జటిలమైన యీ సమస్యను పరిష్కరించలేదని ఆయనన్నారు.

అంతకుముందు అల్వాల్‌లోని సంస్కృత కళాశాల విద్యార్థులకు మిఠాయి పంచడానికి శ్రీ బూర్గుల రు. 51 విరాళమిచ్చి ఉన్నారు

శ్రీ ఆర్. ఎస్. నాయక్‌కు జోహార్లు

శ్రీ బూర్గుల నిన్న సాయింత్రం వై. ఎం. ఐ. ఎస్. వద్ద స్వర్గీయ ఆర్. ఎస్. నాయక్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఆయన "హైదరాబాద్ కేసర్" అని జోహార్లు అర్పించారు.

హైదరాబాద్‌లోని యీ తరం ప్రజలు ఆకాలంలో స్వాతంత్ర్య వీరులు జరిపిన పోరాటం, వారుపడిన బాధల్ని ఊహించలేరని ఆయనన్నారు.

ఆయన ప్రముఖ న్యాయవాదిగా, న్యాయమూర్తిగా మన్ననలు పొందినారు. రాఘవేంద్రరావుశర్మ శ్రీ మాడపాటి హనుమంతరావు, స్వర్గీయ వామన్ నాయక్ తరానికి చెందిన ప్రముఖ నాయకుడని ఆయనన్నారు.

అంతకుముందు వై. ఎం. ఐ. ఎస్. అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎస్. గుప్త శ్రీ బూర్గులకు స్వాగతం చెప్పారు-

రాష్ట్రంలో కూనీల సంఖ్యా వివరాలు

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రిచే కూనీల కారణాల వివరణ

హైదరాబాద్, డిసెం 15

1955లో ఆంధ్ర ప్రదేశ్‌లో 772 కూనీలు జరిగినవనీ, అందు 682 కేసులు కోర్టులకు వెళ్ళినవనీ నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ బి. వి- శివయ్య, జి- ఎల్లమందారెడ్డి గారల ప్రశ్నకు జవాబుగా తెలపబడింది. 1956లో 727కూనీలు జరగగా 509 కేసులు, 1957లో 902 కూనీలకు 700 కేసులు, 1958లో అక్టోబర్ వరకూ 664 కూనీలు జరగగా 467 కేసులు కోర్టులకు వెళ్ళినట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆకస్మిక కలహం, లైంగిక కారణాలు, ఆస్తి అపహరించాలనే కోరిక మున్నగునవి యీ కూనీలకు కారణమనీ అందువలన వీటిని నిరోధించడానికి ముందుచర్యల్ని గైకొనే అవకాశంలేదనీ ముఖ్యమంత్రి వివరించారు. ఇరువర్గాల మధ్య కొట్లాటల వలన జరిగే కూనీలవిషయమై ఆయా వర్గాలపై కేసుల్ని నడపడం ద్వారా తగుచర్యలు గైకొనబడుతున్నవి. అధికార్లు గ్రామాలలో తరుచుపర్యటిస్తూ పాత నేరస్థుల్ని ఒక కంట కనిపెట్టి ఉంచుతున్నారని ఆయనన్నారు. ప్రాణానికి ప్రమాదం ఉందని వచ్చే పిటీషన్ల విషయమై తగుచర్య గయికొనబడుతున్నది.

ఇన్నిచర్యలు గయికొన్నా 1956 లో జరిగిన 700 కేసులలో 500 మాత్రమే గుర్తించబడటమేమిటని ఒక సభ్యుడు ప్రశ్నించగా యీ చర్యల వలననే ఆ తరువాతి సంవత్సరం పరిస్థితి మెరుగైనదని ఆయనన్నారు-

1957లో 1958లో కంటె కూనీలసంఖ్య పెరగడానికి కారణమేమిటని ప్రశ్నించగా కొన్ని సంవత్సరాలలో ఇరువర్గాల మధ్యకొట్లాటలు ఎక్కువవుతుంటాయని ముఖ్యమంత్రి చెప్పారు.

కొన్ని కూనీలు రాజకీయ కారణాలవలన జరిగి ఉంటాయా అని శ్రీ కాశిరెడ్డి ప్రశ్నించగా "శ్రీ కాశిరెడ్డి లాటి సభ్యులు అట్టి ప్రచారాన్ని విరమిస్తే పరిస్థితి బాగుపడ వచ్చును" అని ముఖ్యమంత్రి అన్నారు.

కొన్ని కేసుల విషయంలోమాత్రమే ఛార్జిషీట్లు పెట్టడానికి కారణమేమిటని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రశ్నించగా ఎవరో చెప్పగానే కేసులు పెట్టడం జరగదనీ, సరియైన సాక్ష్యం లేనిదే కేసులు పెట్టబడవనీ కేసులు నిరూపించబడిన వెంటనే తగు శిక్ష విధించబడుననీ ఆయనన్నారు.

కర్నూలుకు అగ్రస్థానం

ముఖ్యమంత్రి సమర్పించిన పత్రికటనలో యీ వివరాలున్నవి: రాష్ట్రంలోని అన్నిజిల్లాలలో 1955లో కర్నూలులో ఎక్కువ కూనీలు జరిగినవి. ఆ ఒక్కసంవత్సరం ఆ జిల్లాలో 98కూనీలు జరిగినవి. 1957-58 సంవత్సరాలలో 90 మరియు 65 కూనీలతో గుంటూరు అగ్రస్థానం వహించింది. 1955లో నిజాం హైదరాబాద్‌లో ఒక్క కూనీకూడ జరగలేదు. ఆ తరువాత ఏటా ఒకకూనీచొప్పున జరుగుతున్నవి.

ధన్వంతరి ఆయుర్వేద ప్రచార సప్తాహం

గుంటూరు, డిసెం 16

గుంటూరు జిల్లా ఆయుర్వేదవైద్య మండలి కార్యాలయమునందు ప్రారంభమయిన శ్రీ ధన్వంతరి ఆయుర్వేద ప్రచారక సప్తాహ మహోత్సవములకు ఆయుర్వేదాచార్య శ్రీ కిట్టా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. డా॥ వల్లూరి సుబ్బారావు ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా మండలి అధ్యక్షులు శ్రీ నిరిపురపు సేతుమాధవరావు శ్రీ ధన్వంతరి పూజా కార్యక్రమము నిర్వహించిన తరువాత సభాధ్యక్షులు ఆయుర్వేద ప్రచారక ఆవశ్యకతను గురించి మాట్లాడారు. ప్రారంభకులు ఆయుర్వేద పద్ధతుల ప్రయోజనములను గురించి, జిల్లామండలి ప్రధాన కార్యదర్శి యం. ఎ. సుభాన్ రాష్ట్రమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజమోహన్ పంపిన ఆరోగ్య కేంద్రముల నిర్మాణములను గురించి ప్రభుత్వ ఉత్తర్వులను చదివి వినిపించారు. శ్రీ మోతడక వెంకట్రామయ్య కూడా ఉపన్యసించారు.

రెండవరోజు సభా కార్యక్రమము లైలుపేటలో శ్రీ పెనుకొండ రామారావు వైద్యశాలలో జరిగినది. సభకు శ్రీ నిరిపురపు సేతుమాధవరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ యమ్. వాసుదేవసింగ్ ప్రారంభించారు. శ్రీయుతులు యన్. రామస్వామి, సుదర్శనం. నర్సయ్యసూరి, రావర్తి రామజోగి పి. వెంగాల్ మొదలైనవారు మాట్లాడిన తర్వాత అధ్యక్షులు డాక్టరు లక్ష్మీపతి సందేశమును, గ్రామవైద్యుల నిర్మాణ కార్యక్రమమునుగురించి ప్రసంగించారు. ప్రారంభకులు యువాని సిద్ధవైద్యముల విశిష్టతగురించి శ్రీ సుభాన్, మూలికా వైద్య ప్రయోజనముల వివరించారు. శ్రీ పామూరి వెంకటప్పయ్య వందన సమర్పణ చేశారు.

మూడవరోజు కార్యక్రమము అగ్రహారములోని యువాని ఆయుర్వేద గురుకులాశ్రమమునందుఆరోగ్యప్రచారక సభగా జరిగింది. సభను ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ప్రారంభించారు. గుంటూరు పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. మోహన్ ఇటీవల ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన ఆయుర్వేదాభివృద్ధినిగురించి డాక్టర్ లక్ష్మీపతి ఆరోగ్య ప్రచారములను గురించి ప్రభుత్వఆమోదములు, ఆయుర్వేద బోర్డు తీర్మానములను వివరించారు. జిల్లామండలి కోశాధిపతి శ్రీ రావర్తి రామజోగి, కె. వెంకటరామస్వామి మాట్లాడిన తరువాత శ్రీ నిరిపురపు సేతుమాధవరావు వందనసమర్పణతో సభముగిసింది.

నాలుగేళ్లు గడిచినా లెవీధాన్యం డబ్బు చేతికి అందలేదు!

జానంపేటలో ఒక రైతుకు జరిగిన సంఘటన

[స్వ-వి-]

మహబూబ్‌నగర్, డిసెం 16

చిన్నయ్య, మహబూబునగరం తాలూకా జానంపేట గ్రామమునకు చెందిన ఒక రైతు, లెవీధాన్యము మహబూబునగరం గోదా

6 వ అద్భుత సంయుక్త వారము.
దుర్గా ఫిల్మ్స్ వారి

పితృభక్తి

(తెలుగు)
తా॥ సావిత్రి, శివాజీగణేశన్, తెమిసిగణేశన్, తంగవేలు.
రాజేశ్వర్ - సికింద్రాబాద్.
రమేష్ టాకీస్ - నిజామాబాద్.
(Trupix) నవయుగ విడుదల.

పసందైన 12 వ సంయుక్త వారము
సంగీతా వారి

ఇంటి గుట్టు

దిల్‌షాద్ - హైదరాబాద్.
మార్కండేయ-వరంగల్. రాధాకృష్ణటాకీస్-మహబూబ్‌నగర్.
(Trupix) భ్రమియా విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి
అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

రీగల్ ఖైరతాబాద్.
(Cima) పూర్ణా రిలీజ్.

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
గురువారం, డిసెంబర్ 18

ఉ॥ 6–30 సుప్రభాత్ (భ), 6–35 కార్యక్రమవివరణ, 6-40 భక్తిరంజని: 7-00 హైదరాబాద్ బి వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 అం.వా, 8–15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8–45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 శాస్త్రీయసంగీత్ (భ), 1-00 స్త్రీ సంసార్ [ఉర్దూ], 1-30 గీత్,భజన్ [భ], 1-50 హైదరాబాద్ బి వలె, 2-00 క్లారినెట్: నిలయవిద్వాంసుడు 2-10 ఉ-వా, 2-20 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు 6-05 హైద్రాబాద్ బి వలె. 6–15 మరాటీ కార్యక్రమము, 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 దూసరీ షాదీ హాస్యనాటిక (ఉర్దూ), 7-30 హైదరాబాద్ బి వలె, 8–30 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామసంగీతము (ఎ-భ), 8-45 సుశీలావ్యాపారి:గీత్,భజన్ (భ), 9-00 హైదరాబాద్ బి వలె, 9–15 ఉ-వా, 9-30 ఇండియాలో చమురు చరిత్ర–ఢిల్లీనుండి డాక్యుమెంటరీరిలే 10-00 భీమ్‌సేన్ జోషి (ఎ-భ) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6–30 హైదరాబాద్ ఎ వలె 7-00 తె-వా, 7-15 అల్లూరు వెంకయ్య నాదస్వరం [విజయవాడ నుండి రిలే], 7-45 హైద్రాబాద్ ఎ వలె 8-00 అం–వా, 8-15 హైద్రాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి,

30 88మీ (9720 కిలోసై)

మ॥ 12–30 హైదరాబాద్ ఎ వలె, 1-00 వి-ఎస్- అనంత రావు: వీణ, 1-30 హైదరాబాద్ ఎ వలె. 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వలె. 2-10 వాద్య సంగీతము [భ]. 2-20 హైద్రాబాద్ ఎ వలె, 2–30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4988 కిలోసై)

సా॥6-00 హైద్రాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? ఎంకి పాటలు, వ్యవసాయగోష్ఠి-చేమ,కంద, పెండలము చర్చ, వార్తా వాహిని, ప్రశ్నోత్తరాలు: ఆరోగ్యవిషయమున శ్రోతలఉత్తరాలకు జవాబులు, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము లలిత సంగీతము: ఎమ్. దుర్గాప్రసాద్, 7-30 ఆంధ్ర ప్రదేశ్‌లో హరిజనులకు విద్యాసౌకర్యము–ప్రసంగము, 7–40 విరామసంగీతము [భ]. 7-45 రాగం, తానం, పల్లవి తిరుప్పాంబురం ఎన్. శివ సుబ్రహ్మణ్య పిళ్ళై [తిరుచ్చి నుండి రిలే], 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 లలితసంగీతం: ఎమ్ దుర్గాప్రసాద్ [విజయవాడనుండిరిలే], 9-30వి.ఎస్ అనంతరావు: వీణ, 10-00 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6–30శుభోదయం 'నందనార్' నుండి పాటలు, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: రామదాసు కీర్తనలు: చిలకలపూడి వెంకటేశ్వర శర్మ, బృందము, 7-00 తె-వా, 7-15 అల్లూరు వెంకయ్య: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8–30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 మహిళామండలి [మదరాసు నుండి రిలే], 1-30 పి ఆయవంతి దేవి [భ], 1–50 తె.వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 3-00 పాఠాల మునిరత్నం: వయొలిన్, 3-30 ఎ ఐ ఆర్ వాద్య బృందము [ఎ-భ], 3–45 అల్లూరు వెంకయ్య: నాదస్వరం, 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

6–00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులకు విద్యాసౌకర్యము ప్రసంగము[హైద్రాబాద్ నుండి రిలే], 7-40 విరామ సంగీతం 7-45 రాగం, తానం పల్లవి తిరుప్పాంబురం ఎన్. శివ సుబ్రహ్మణ్య పిళ్ళై [తిరుచ్చి నుండి రిలే]. 8–30 రేడియో న్యూస్ రీల్ –ఢిల్లీనుండి రిలే, 8–40 వి.వి.శశరోవన్ [భ], 9-00 అం-వా, 9–15 లలిత సంగీతం: ఎమ్. దుర్గాప్రసాద్, 9–30 భారత దేశములో చమురుచరిత్ర: డాక్యుమెంటరీ రూపకము- ఢిల్లీనుండిరిలే, 10-00 పాఠాల మునిరత్నం, 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

యూనియను పబ్లికు సర్వీసు కమిషను పరీక్షలలో

మెట్రిక్ కొలతలు, తూనికలు

న్యూఢిల్లీ, డిసెం 15

యూనియను పబ్లికు సర్వీసు కమిషను నిర్వహించే పరీక్షలలో గణిత శాస్త్రం, క్షేత్ర గణితం పరిజ్ఞానాలుగావున్న సందర్భాలలో ఆ ప్రశ్న పత్రాలలో మెట్రికు పద్ధతి తూనికలు, కొలతలను గురించిన ప్రశ్నలుకూడ వుండగలవని, ఇది 1960వ సంవత్సరం నుంచి అమలులోకి రాగలదనీ, యూనియను పబ్లికు సర్వీసు కమిషను ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

చీరాల ఓడరేవు అభివృద్ధికై అభ్యర్థన

చీరాల, డిసెం 16

చీరాల మండల భారతీయ జనసంఘ సర్వసభ్య సమావేశము తెనాలి జనసంఘ కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు అధ్యక్షతన యీ నెల మొదటివారంలో జరిగింది. చీరాల-ఒంగోలు బస్ సౌకర్య కల్పనకుగల ఆవశ్యకతను గురించి చీరాల ఓడరేవును అభివృద్ధి చేయవలయుననీ ఇతర స్థానిక సమస్యలను గురించి విట్రా గురునాథరావు గోలి సుబ్బారావు, కొత్త సత్యనారాయణ మాట్లాడిరి. డిసెంబరు 26,27,28లలో తెంగుపూడిలో జరుగు అఖిల భారతీయ జనసంఘ సభలకు ఎక్కువమంది హాజరు కావలసిన ఆవశ్యకతను గురించి శ్రీ రామాచార్యులు మాట్లాడిరి.

చీరాల రైల్వే స్టేషనులో ఓవరు బ్రిడ్జి, ఎంక్వయిరీ ఆఫీసులను ఏర్పాటు చేయవలయునని కూడా యీ సమావేశంలో కోరబడింది

ముఖ్యరాజకీయ పక్షనాయకులు మిల్లుయజమానుల సంఘం, ఉత్పత్తిదారుల సంఘనాయకులను సమావేశపరచి రైతునకు గిట్టుబాటు కొనుగోలుదారునకు అందుబాటులో ఆహార ధాన్యముల ధరలు వుండునట్లు ప్రభుత్వం నిర్ణయించాలనీ ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించనున్న ఎరువుల ఫ్యాక్టరీ మంగళగిరి ప్రాంతములో నిర్మించవలయుననీ కూడా కోరారు.

నూతన సంవత్సరమునకు యీ క్రిందివారు పాలకవర్గముగా ఎన్నుకోబడిరి:

అధ్యక్షులు: విట్రా గురునాథరావు, ఉపాధ్యక్షులు : ఇందేట రామమూర్తి, బొగ్గవరపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి: గోలి సుబ్బారావు, సహాయ కార్యదర్శి: కొత్త సత్యనారాయణ, కోశాధికారి: గ్రంథి వెంకటేశ్వర్లు మరి 9 మంది కార్యవర్గ సభ్యులు.

16 వ సంయుక్త వారము.
అనుపమ వారి

"తలాఖ్"

ప్యాలెస్
హైదరాబాద్.
అజంతా
సికింద్రాబాద్.
ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.
(Trupix)

నేడు, రేపు ప్రతిరోజు 2-30 గం॥
ప్రత్యేక మ్యాటిని.

రోజులు మారాయి!

(తెలుగు)
తా॥ వహీదా రెహమాన్.
ప్రభాత్ - హైదరాబాద్.
Bahar.

నేటిరాత్రి నేటిరాత్రి
అమియా చిత్రా వారి

* డివెస్టివ్ *

తా॥ ప్రదీప్‌కుమార్, మాలాసిన్హా, కె.ఎన్. సింగ్, దేశిఇరాని, ధుమల్, జానీవాకర్.

రాయల్ హైదరాబాదు | లిబర్టి హైదరాబాదు | మనోహర్ సికింద్రాబాదు
(Trupix) శ్రీరామ్ పిక్చర్స్ విడుదల.

డిశంబరు 17, 18 తేదీలు సా॥ 3-0 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

* శకుంతల *

(హిందీ)
నటులు: జయశ్రీ, చంద్రమోహన్.
కమల్ టాకీస్
హైద్రాబాద్.
(తగ్గింపు రేట్లపై)

నేడు సాయంత్రము 6-00 గంటలకు బ్రహ్మాండమైన విడుదల!

వివాహం భార్యాభర్తలకు పరస్పర విశ్వాసంతో సహజీవనం చేయించు పవిత్రబంధమని నిరూపించు అసమాన చిత్రము.

జయంతి పిక్చర్స్ వారి

"పెళ్ళినాటి ప్రమాణాలు"

[తెలుగు]

-: నటవర్గము :-
* నాగేశ్వరరావు,
* జమున,
* రంగారావు,
* రాజసులోచన,
* ఆర్. నాగేశ్వరరావు,
* రమణారెడ్డి.



నిర్మాత- దర్శకుడు:-
కె. వి. రెడ్డి B Sc. (Hons)

దీపక్ మహల్ హైద్రాబాద్. & ప్యారడైజ్ సికింద్రాబాద్. & రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 2 ఆటలు మాత్రమే: 6-00, 9-30 గం॥
రేపటినుండి ప్రతిరోజు 3 ఆటలు 2-15, 6-00, 9-30 గంటలకు.

నవయుగ రిలీజ్.
(Cima)

నేటి మార్కెట్ వివరాలు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైదరాబాదు, డిసెంబర్ 16

120 తేర్లు. వల్లా ఒక్కంటికి	
పొడ్డు బియ్యం	51-0-0 53-0-0
వెంబర్లు కొ॥	53-8-0 53-8-0
సాంబర్లు కొ॥	54-0-0 58-0-0
సాంబర్లు పా॥	65-0-0 68-0-0
మూకలు	32-0-0 42-0-0
వరంగల్ సాంబా	65-0-0 72-0-0
మినుములు	50-0-0 51-8-0
పెసగలు	60-0-0 62-8-0
తెల్లం	38-0-0 51-0-0
పెసర్లు కొ॥	60-0-0 68-0-0
తెల్లజొన్నలు	41-0-0 42-8-0
పచ్చజొన్నలు	34-0-0 35-0-0
మిరపకాయలు	90-0-0 185-0-0
పసుపు	56-0-0 60-0-0
వుల్లిగడ్డ కొ॥	14-0-0 22-0-0
చింతపండు కొ॥	60-0-0 76-8-0
తెల్లనువ్వులు	100-0-0 105-0-0
లోధన్ శక్కర (సం॥ 1 కి)	106-8-0
పెద్దకందిపప్పు	98-0-0 100-0-0
చిన్నకందిపప్పు	85-0-0 88-0-0
పెసరపప్పు	74-0-0 76-0-0
పెసరపప్పు	85-0-0 90-0-0
మినుపపప్పు	68-0-0 70-0-0
లంకపిండి	72-0-0 74-0-0
ఆముదాలు	58-11-0
ఇలాతికాయచిన్నది	50-0-0 55-8-0
యెర్రనువ్వులు	93-0-0
యెర్ర బొబ్బర్లు	48-8-0- 52-0-0
18 తేర్ల మణుగు	
అల్లం	3-0-0 4-0-0
యెల్లిగడ్డ	12-0-0 14-0-0
పల్కునూనె	15-8-0
ఆలుగడ్డలు	6-12-0 6-14-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం.
పిద్దంబర్ బజార్ ఫోన్. నెం- 48
హైదరాబాదు, డిసెంబర్ 16

బంగారం	112-12-0
ఆశోక్ నేతులు	118-0-0
నవరసు	78-0-0
వెండి తు.100	192-0-0
చిల్లర తు 1కి	1-15-0

సెక్సాప్లెజరు-లుకోరియా క్యూర్

(తెల్లబట్ట) వివాహిత స్త్రీ ల కు మాత్రమే కుసుమ వ్యాధిని నివారించి స్త్రీ మర్మావయవ కండరాలను బలపరుచును.

ఫలితములు గ్యారంటీ.

-(స్టాకిస్టులు)-

* రాయచూర్: ఎమ్. భాదర్ వాలి కెమిస్ట్సు అండ్ డ్రగిస్ట్సు. * నిజామాబాద్: బి. బాలయ్య అండ్ సన్స్, జనరల్ మర్చంట్. * ధర్మాబాద్: ఎమ్. ఉస్మాన్ అబ్దుల్ గని, కెమిస్ట్సు అండ్ డ్రగిస్ట్సు. * తాండూరు: సేట్ హన్సి, ఎమ్. ఆర్. కరీం జనరల్ మర్చంట్. * కరీంనగర్: హైహింద్ మెడికల్ స్టోర్స్. * వరంగల్: రామలింగయ్య, మెడికల్ స్టోర్స్. * మంచిర్యాల్: మిస్రా అండ్ రెవా మెడికల్ స్టోర్. * గుల్బర్గా: టి. బి. కషికపాడి. * మహబూబ్ నగర్: ముత్యాలు అండ్ సన్సు, కెమిస్ట్సు అండ్ డ్రగిస్ట్సు * ఖమ్మం మెట్. కత్తిహాటి బాలయ్య అండ్ సన్స్, కెమిస్ట్సు. * కరీంనగర్: హకీమ్ అజ్మత్ ఖాన్, * సిద్దిపేట: ఎమ్. బిహారియ్య అండ్ సన్స్ కెమిస్ట్సు. * నారాయణ్ పేట: బాబూ రావు వసంత్ పూర్, కెమిస్టు * నాందేడ్: శాందేడ్ మెడికల్ స్టోర్స్. * పెదపల్లి భాజా మొహియుద్దీన్, కెమిస్టు. * పావూర్: స్పష్టిక్ మెడికల్ స్టోర్స్ * విజయపూర్: ఎమ్. హాఫీజ్ అలీఖాన్, కెమిస్టు. * చిత్రాపూర్: బాబూ జనరల్ స్టోర్స్, కెమిస్టు. * సుల్తాన్ బజార్, హైద్రాబాద్: గణేశ్ మెడికల్ హాల్. * సుల్తాన్ బజార్, హైద్రాబాద్: పూరన్ దాస్ రణ్ ఛోడ్ దాస్, కెమిస్ట్సు అండ్ డ్రగిస్ట్సు. * నయాపూల్, కింగ్ అండ్ కంపెని. * గంగాఖేడ్: నారాయణ్ బాలాజి తిల్కర్, కెమిస్టు. * బెంగుళూరు నెం 1, ఫజ్రుల్ రహమాన్, జబ్ 3 న్యూ బంబూబజార్.

సోల్ ఏజెంట్:-

బర్తన్ ఘర్ [రిజిష్టర్డు]
ఉస్మానియాబజార్ హైద్రాబాద్ 2.
ఫోన్: 5787

కేరళకన్న మనరాష్ట్రం ఎంతో మేలు

[1వ పేజీ తరువాయి]

జేసే పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతుకు రు. 1000 ఆదాయాన్ని కలుగజేసినా ఫర్వాలేదు. అంతేగాని కేవలం భూసంస్కరణలు సక్రమంగా చేయడం లేదని ప్రచారంచేయడం పొరపాటు అని ఆయన తెలిపారు.

ఆంధ్రలో బస్సురేట్ల పెంపుదల ఉద్దేశం

యస్. టి. ఓ. ఉద్యోగాలను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఈ క్రిందివిధంగా అన్నారు:

"చిన్న ఉద్యోగస్థులందరికి జీతాలు పెంచాలని ఉద్దేశము వున్నది. కాని వారికి ఏవిధమైన ఆదాయంలోనుండి యివ్వాలనేదే ప్రశ్న. జీతాలు పెంచాలనే తీర్మానించాము. ఆంధ్రప్రాంతములో మైలు 1 కి 7 న్నర పైసలు మాత్రమే రవాణారేటు వున్నది. కాబట్టి దానిని 8 గాని 8న్నర పైసలు చేసి, తెలంగాణాలో 10 పైసలనుండి 2 పైసలు తగ్గించితే ఆంధ్ర ప్రాంతములో ప్రభుత్వానికి కొన్ని లక్షలు ఆదాయం వస్తుందని ఆలోచిస్తున్నాం. అయితే మోటారు ట్రాన్సు పోర్టు జాతీయకరణ విషయంలో సుప్రీం కోర్టువారి నిర్ణయంప్రకారం నేను 2, 3 రోజులలో తీర్పుచెప్పాలి. జాతీయకరణవల్ల ప్రయాణాలు సుఖంగా జరుగడమేగాక అన్ని విషయాలకు చాల బాగుంటుంది.

ప్రభుత్వంచేస్తున్న కృషి

ప్రాంతీయాభిమానాలు లేకుండా త్రిలింగ దేశంగా తెలంగాణ, రాయలసీమ, సర్కారు అనే భేదాలు లేకుండా ప్రతి విషయంలో సమానంగా అభివృద్ధిజరుగుచున్నదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో 6 వైద్య కళాశాలలున్నాయి. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వరంగల్లులోను రాష్ట్రప్రభుత్వం తిరుపతిలో వైద్యకళాశాలలను వచ్చేజూన్ లో ప్రారంభించడం జరుగుతుందని ఆయనఅన్నారు.

బనగానపల్లిలో జుర్రేరుప్రాజెక్టు శ్రీశైలంలో విద్యుచ్ఛక్తి, మంచినీటి సరఫరా యాత్రికులకోసంచేశాము. అహోబిల క్షేత్రానికి రహదారి సౌకర్యాలు, కర్నూలు పట్టణానికి మంచి నీటి సరఫరాకోసం రు. 4 న్నర లక్షలు కేటాయించాము. కర్నూలు రాజధానికాకపోయినా బహ్మాండంగా పెరిగిపోతున్నదని ఆయన ప్రస్తావించారు.

ప్రతి పనిని దైవబలం వుండాలనే మంచి ఉద్దేశ్యంతో పనిచేస్తున్నామనీ కాని కడప్రాజెక్టు, శ్రీకాకుళంలో పెద్దవంతెన వరదలవల్ల నష్టమైనందులకు మేము కూడా చాలా విచారపడుతున్నామనీ ముఖ్యమంత్రి అన్నారు.

మేము ఏమైనా దుబారాఖర్చుచేస్తే పట్టుకొనేందుకు "పబ్లిక్ అకౌంట్సు కమిటీ" అధ్యక్షులుగా శ్రీ సుందరయ్యగారినే నియమించామనిముఖ్యమంత్రి అన్నారు. మేము పొరపాట్లు చేస్తే సలహాలు యిమ్మని పదేపదే ప్రతిపక్షంవారిని కోరుతున్నామని ఆయనఅన్నారు. ఎవరైనా శ్రీజవహరులాల్ నైనా, సంజీవరెడ్డినైనా విమర్శించినా, కరపత్రాలు ప్రకటించినా ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోవడములేదు; ప్రజాస్వామిక సూత్రాలను కాంగ్రెసు అమలుపరుస్తున్నది" అని ఆయన చెప్పారు.

ఈ బహిరంగ సభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి [ఎం.ఎల్.సి.] అధ్యక్షత వహించారు. ప్రథమంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య స్వాగతం పలికారు. శ్రీయుతులు యం. సుబ్బారెడ్డి (ఎం.ఎల్.సి) శ్రీ యి- అయ్యపురెడ్డి (ఎం-ఎల్-ఎ) ఉపన్యసించారు.

రాజధాని మార్పు తెచ్చిన తర్వాత యింత బహ్మాండమైన సభ జరుగడము ప్రథమము. మనకు ముఖ్యంగా కావలసింది అధిక ఆహారోత్పత్తికి కావలసిన నీటి పారుదల పనులు అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభుత్వ అతిథిగృహం దగ్గిరికి వచ్చిన ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు.

తర్వాత కర్నూలు పట్టణంలో నివసించే వేదలకు నివాస స్థలం చూపెట్టాలని శ్రీ యం. వలుసేనప్ప కోరగా ఆ విషయం జిల్లా కలెక్టరుగారితో సంప్రదించి కర్నూలు పట్టణంలోగాక, వెలుపల దాదాపు 100 ఎకరాలైనా ప్రభుత్వం కొని యిస్తుందని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు-

ఈనెల14వతేదీ తెల్లవారు జామున చాలమంది ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి స్టేషన్ వద్ద ఘనమయిన స్వాగతం యిచ్చారు-

శ్రీ జి- రామిరెడ్డి [సంద్యాల శాసనసభ్యులు] అకాల మరణానికి శ్రీ నీలం సంజీవరెడ్డి విచారం వెల్లడించారు-

ఆరాత్రే హైదరాబాదుకు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు వెళ్ళారు- [ప్ర-వి]

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

[1వ పేజీ తరువాయి]

జోన్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం తన అశక్తతను తెలియజేసిందన్నారు

వ్యవసాయ ఖర్చుతక్కువ

రాష్ట్రంలోని సంపదల దృష్ట్యా చూస్తే వ్యవసాయం అందుకు సంబంధించిన యితర సమస్యలకు చేయబడుతున్న ఖర్చు చాల తక్కువని ప్లానింగ్ కమీషన్ అభిప్రాయపడినట్లు ప్లానింగ్ మంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూఅన్నారు. కొన్ని పథకాలకు మంజూరి యివ్వకపోవడం, కొన్నిటికి ఆలస్యముగా మంజూరి చేయడం, బుల్ డోజర్లు, ట్రాక్టర్ల కొనుగోలుకు విదేశీ మారకం కొరత, దిగుమతి నిబంధనలు, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం కారణమని ఆయనన్నారు.

వైనాలో వ్యవసాయ ప్రయోగాల్ని పరిశీలించడానికి అక్కడికి ప్రతినిధి వర్గాన్ని పంపే ప్రతిపాదన ప్రభుత్వం ముందు లేదని వ్యవసాయమంత్రి తరపున ఒకప్రశ్నకు జవాబిస్తూ శ్రీ సంజీవయ్య అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీమతి టి. అహ్మీ కాంతమ్మ ప్రశ్నకు జవాబిస్తూ వెయిటింగ్ హాల్సును నిర్మించి బస్ స్టాండుల వద్ద ప్రయాణీకులకు సౌకర్యాల్ని కలిగించే కార్యక్రమాన్ని రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ అమలు జరుపుతున్నదన్నారు. ప్రస్తుతం మహబూబ్ నగరంలో బస్ స్టాండ్ నిర్మాణం కొనసాగుతున్నది. ఖమ్మం, సిరిసిల్లి, నల్లగొండలలో కూడ స్టాండుల్ని నిర్మించే ప్రతిపాదన ఉన్నది. ఖమ్మం స్టాండు వద్ద ప్రయాణీకులకు వెయిటింగ్ హాలును నిర్మించాలనే ప్రతిపాదన కూడా ఉన్నది.

...—

ఈ యేడు విరివిగా నల్లమందు పంట

న్యూఢిల్లీ, డిసెం 16

ఈ ఏడాది భారతదేశంలో మంచి వరిపంట మాత్రమే గాక నల్లమందు పంటకూడా ఉంటుందని లోకసభలో నిన్న వ్యక్తపరుపబడింది.

పల్లి మెంటరీ డిమాండ్లపై నిన్న జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెసు సభ్యుడు ప్రొ॥ డి. శర్మ దేశములో విరివిగా పండగల నల్లమందును ఒక్క మందుల కోసంతప్ప దేశంలో అమ్మడము గాని విదేశాలకు పంపడంగాని చేయరాదన్నారు. మందులకు వాడగా మిగిలిన నల్లమందును సముద్రములో కలుపాలని ఆయన సూచించారు.

నల్లమందువలన ఇండియాకు ఏటా 3.8 కోట్ల విదేశీద్రవ్యం లభిస్తున్నది కాబట్టి ఈసారి కూడా దాన్ని విదేశాలకు మందులకై ఎగుమతిచేస్తామని రెవిన్యూ పౌరవ్యయాల మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి చెప్పారు.

ప్రస్తుత నిబంధనల ప్రకారం రైతులు నల్లమందును ప్రభుత్వానికి మాత్రమే అమ్మాలి.

—...—

త్వరలో పార్లమెంటు హాలులో సరోజినీదేవి చిత్రపటం

న్యూఢిల్లీ, డిసెం 16

స్వర్గీయ సరోజినీనాయుడు, మార్గరెట్ కజిన్స్‌లు దేశానికి కావించిన సేవలను అభినందిస్తూ నిన్న ప్రధాని శ్రీ నెహ్రూ వారు భారతమహిళల సముద్ధరణోద్యమ నాయకురాండ్రని అభివర్ణించారు.

అఖిలభారత మహిళా మహాసభ ఆధ్వర్యాన ఉభయ మహిళల స్మారకార్థం నిర్మింపబడిన భవనాన్ని ప్రారంభిస్తూ ప్రధాని నెహ్రూ జాతి ఆర్థిక సాంఘిక రంగాలలో వేలాదిమహిళల అభ్యున్నతిని ప్రస్తావించారు.

పార్లమెంటు సెంట్రల్ హాలులో త్వరలో సరోజినీనాయుడు చిత్రపటం యేర్పాటు చేయబడగలదని ప్రధాని నెహ్రూ వెల్లడించారు.

శ్రీమతి లక్ష్మీ మీనన్ ప్రధాని నాహ్వానించారు-

—

అవినీతి పరులపై చర్యగైకొనడంలో జాప్యం

లోకసభపబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికలోవెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 16

తంతి తపాలాశాఖనిచేసేనిధానం పై పబ్లిక్ అకౌంట్సుకమిటీ నేడు లోకసభకు11వ నివేదికనుసమర్పిస్తూ నష్టానికి, ధన దుర్వినియోగానికి అట్టిఇతర అవినీతి పనులకూ కారకులైనవారిపై చర్యను గైకొనడంలో చాల జాప్యం జరిగినందుకు తన విచారాన్ని ప్రకటించింది.

కొన్ని కేసులలో 6నుండి 9సంవత్సరాల వరకూ జాప్యం జరుగుతున్నదట.

షెవర్లే ఛేసిస్ పునః ప్రారంభోత్సవం

డిఫయన్స్ ఆటోమొబైల్స్ ప్రాంగణంలో మంత్రి శ్రీ రంగారెడ్డిచే

సికిందరాబాద్, డిసెంబర్ 15

ప్రజోపయోగ రంగంలో షెవర్లే ఛేసిస్ పునః ప్రవేశానికి యీనెల 10వ తేదీన రాష్ట్ర హోంమంత్రి శ్రీకొండా వెంకట రంగారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. డిఫయన్స్ ఆటోమొబైల్స్ ప్రాంగణంలో యజమానులు మెసర్స్ చందూలాల్ మెహతా అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్ బొంబాయి వారి ఆధ్వర్యాన యీ ఉత్సవం ఏర్పాటైంది.

ఈసందర్భంగా డిఫయన్స్ ఆటోమొబైల్స్‌వారు 500 వ శకటాన్ని అమ్మడం కూడా జరిగింది నవంగి రాతి కంట్రాక్టర్ శ్రీ ఎస్.పండప్పకు ఆశకటాన్ని మంత్రి శ్రీ రంగారెడ్డి స్వయంగా స్వాధీనంచేశారు.

డిఫయన్స్ ఆటోమొబైల్స్‌శాఖ సూపరింటెండెంటు శ్రీఎం. కె. దేశాయి మంత్రి నాహ్వానిస్తూ 1928 నుండితమ సంస్థ చేస్తున్న సేవను వివరించారు. సంస్థడైరెక్టరు శ్రీ సి. పి. మెహతా, శ్రీ ఎం. కె. దేశాయి, హైద్రాబాద్ ఆటో సర్వీసు మేనేజర్ శ్రీ సి. పి. త్రివేదీ మంత్రికి స్వాగతమిచ్చారు.

(పైచిత్రంలో మంత్రి శ్రీరంగారెడ్డి షెవర్లే ఛేసిస్‌లో కూర్చొని శకటాన్ని పరిశీలిస్తున్నారు. ప్రక్కనఉన్నవారు డైరెక్టర్ శ్రీచమీల్ దాస్, పి. మెహతా, ఆయన ఎడమకు శ్రీ కె.సి. మెహతా.)

.....

విజయవాడలో రిక్షా వాలాల సమ్మె

ప్రజల సౌకర్యానికై ఆర్.టి.సి. బస్సుల వినియోగం

విజయవాడ, డిసెం 16

నిన్న విజయవాడలోని 18 వందల రిక్షాలన్నీ సమ్మెలో పాల్గొన్నాయి. రిక్షా యజమానులు వసూలు చేస్తున్న అద్దె తగ్గించాలన్న కోర్కెను వెల్లడిస్తూ నిన్నటి యీ సమ్మె ఉద్దేశింపబడింది.

రోజుకు రిక్షాఅద్దె రెండున్నరనుండి 2రూపాయలకు తగ్గించేవరకూ తాము రిక్షాలు నడుపబోమని రిక్షా వాలాలు నిర్ణయించారు.

ఇందువల్ల నగరంలో రవాణాసౌకర్యాలనిమిత్తం రోడ్ ట్రాన్సు పోర్టు కార్పొరేషన్ వారు నిన్న పన్నెండు బస్సుల్ని నడిపారు. అవసరమైతే ఇంకా యెక్కువ బస్సులు ఉపయోగింపబడుతాయి.

...—

ఫిజో చాలాకాలం ఢాకాలోనే ఉన్నాడు

లోకసభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెం 16

నాగవిప్లవ నాయకుడు ఫిజో గత కొన్ని మాసాలుగా పాకిస్థాన్‌లో ముఖ్యముగా ఢాకాలోఉన్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని శ్రీ డి.సి.శర్మ ప్రశ్నకుజవాబిస్తూ ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో అన్నారు

అతనికీ యితరులకూ మధ్య ఆంతరంగిక సంభాషణలు ఏమిజరిగినదీచెప్పలేనని నెహ్రూ అన్నారు. ఇప్పుడతడు విదేశాలలో ఉన్నాడనీ అయితే యీ క్షణంలో యెక్కడున్నదీ చెప్పలేననీ నెహ్రూ అన్నారు.

నాగప్రాంతంలో ఈమధ్య రెండు మూడు సంఘటనలు మాత్రమే జరిగినవని అయనన్నారు. —

పాకిస్తాన్ టైమ్స్ పత్రిక ప్రధాన సంపాదకుని అరెస్టు

లాహోర్, డిసెం 16

"పాకిస్తాన్ టైమ్స్" పత్రిక ప్రధాన సంపాదకుడు, ప్రఖ్యాత రచయిత-కవి అగు సయ్యద్ అహ్మద్ ఫయజ్‌ను పాకిస్తాన్ ప్రజారక్షణ చట్టం క్రింద నిన్న అరెస్టు చేశారు.

మూడు నెలలుగా ఫయజ్ పాకిస్తాన్‌లోనే లేడు. మొన్ననే అతడు లాహోర్ చేరుకున్నాడు.

రేంట్రీ కారుపై రాళ్లు, కోడి గ్రుడ్ల ప్రయోగం

వాషింగ్టన్, డిసెం 16

బగ్దాద్ పర్యటనకు కారులో బయలుదేరిన అమెరికా మధ్యప్రాచ్య వ్యవహారాల స్టేట్ అసిస్టెంటు సెక్రటరీ విలియం రేంట్రీపై క్రుళ్ళిన కోడిగుడ్లు, చెత్త, రాళ్లు రువ్వబడ్డాయి. ఎవరికీ గాయాలు తగలలేదుగాని రేంట్రీ కారుముందు అద్దం మాత్రం బద్దలైంది.

"రేంట్రీగోహోం" అని నినాదాలు చేసుకుంటూ జన సమూహం వ్యతిరేక ప్రదర్శనలు జరిపినట్లు యిక్కడికి అమెరికా రాయబార కార్యాలయం నుండి సమాచారం అందింది. —...

నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకా కాకివోయ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. పాంచాలయ్యను 19-12-58 నుండి సదరు పదవినుండి తొలగిస్తూ స్థానిక పరిపాలన శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తర్వుచేశారు.

మురార్జీకి ఆపరేషన్

బొంబాయి, డిసెం 16

బొంబాయిలోని ప్రముఖ డాక్టరు శాంతిలాల్ మెహతా యీవేళ కేంద్రార్థిక మంత్రి మురార్జీ దేశాయికి ఆపరేషన్ జరిపి కడుపులో గల రాయిని తొలగించారు. ఆ రాయి బటానీ గింజ అంత ప్రమాణంలో ఉందట.

మురార్జీ 10 దినాలు ఆసుపత్రిలో ఉండాలి, మరో మూడుబారాలపాటు విశ్రాంతి కైకోనాలి.

సీనియర్ సర్జన్ డా॥ ఆర్. ఎన్. కూపర్ పర్యవేక్షణలో యీ ఆపరేషన్ జరిగింది.

.....

గత నవంబరు నెలలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య 21,490. జారీచేసిన పుస్తకాలు 13,549. బాల విభాగంలో పాఠకుల సంఖ్య 1400. గ్రంథాల సంఖ్య 1700. మొత్తం సభ్యులు 1192 మంది; వారికి యిచ్చిన గ్రంథాలు 3189.

రేపు సా॥ 5-0 గం॥ నుండి

మహత్తరమైన విడుదల.

ది టెన్ కమాండ్‌మెంట్స్

పంచరంగుల చిత్రము

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

ప్రవేశరుసుము:- రు. 3/50 మరియు రు. 3/- లకు మాత్రము.

ప్రతి రోజు ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.

రు. 3/50, 3/-, 1/80 & న. పై. 90/-

రేపు సా॥ 2-30 గం॥ నుండి విడుదల,

సామాజికోపేతమయిన ఉత్తమ చారిత్రాత్మక చిత్రం

ముల్కరాజ్ భక్తి సమర్పించు

* రాజసింహాసన్ *

తారాగణం: అమిత, మహిపాల్, చంద్రశేఖర్, కామెశ్వర్, సుందర్, రామ్‌మోహన్, కేసరి (సాధన ఖ్యాతి)

నిర్మాత: జగత్ కుమార్. దర్శకత్వం: సుందర్ కుమార్.

సంగీతం: చిత్రగుప్త.

చిత్రా - సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

అమర్ పిక్చర్స్ విడుదల.

శ్రీ భుజంగరావైద్యశాల,

శాస్త్రీయ ఆయుర్వేదౌషధములు తయారుచేయు సంస్థ

ప్రొప్రయిటర్సు:

'భిషక్ శిరోమణి' పొన్నాడ పేరయ్య & సన్స్

హెడ్ ఆఫీసు: తాళ్ళరేవు, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్ర దేశమున ప్రప్రథమముగా స్థాపింపబడి అపారకృషితోను, కడు నిపుణతతోను ప్రతి ఔషధమును తయారుచేయుటలో పేరొంది అనేక వేల వైద్యుల అభిమానమునకు పాత్రురాలై ఆంధ్ర దేశ్ యందేగాక, భారతదేశమందలి అన్ని రాష్ట్రములందును, బర్మా, పెర్షియన్ గల్ఫ్‌నున్నగు విదేశములందుగూడ తన శాస్త్రోక్త ఔషధములకు పేరుప్రఖ్యాతు లార్జించుకొన్నది. అనేక ఆయుర్వేద సమ్మేళనము (Exhibition) లందు ప్రదర్శింపబడిన మా ఔషధములు ఆయుర్వేద నిపుణులు పరీక్షించి బంగారు పతకములు, యోగ్యతా పత్రములను బహూకరించియున్నారు. కావలసిన ఔషధములకు వ్రాయుడు. కేటలాగు, వైద్యసలహా ఉచితము. 15 నయాపైసలు పంపినచో 1959 సరవత్సరం కేలండరు ఇతర పూర్తివివరములు ఉచితముగా పంపబడును.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్-డ్రైనేజి డివిజన్

టెండరు నోటీసు

ఈ దిగువ పనులకై టెండర్ల స్వీకరించుటకు నిర్ణయింపబడిన తేదీ 15-12-58 కి మారుగా 23 డిసెంబర్ 58 నాడు స్వీకరించుటకు నిర్ణయింపనైనది.

1. చిక్కడపల్లి జిల్లా 15 వద్ద మెయిన్ స్వివర్. నెం. ఎస్/37 ను వేయుట.
2. ముషీరాబాద్ జిల్లా 15 వద్ద ఎమ్. హెచ్. నెం 28 నుండి ఎమ్, హెచ్. నెం 42 వరకు ఇమెయిన్‌ను విస్తరించుట.
3. బాట్ ఫాల్ స్వివర్ యొక్క మ్యాన్ హోల్ 5 ఎ జంక్షన్ నుండి జిల్లా నెం. 13 లోని అంబర్ పేటవద్దగల నెం. 18 మ్యాన్ హోల్ వరకు మెయిన్ స్వివర్ నెం. ఓ. ఎఫ్ /5ఎ వేయుట.

ఎమ్. ఉస్మాన్,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రైనేజిడివిజన్, హెచ్. ఎమ్. సి.

వేలం నోటీసు

ఇండియా కంపెని (అక్టు 1956) విషయంలో

మరియు

తాజ్ క్లబ్ పర్యూస్ లిమిటెడ్ (లిక్విడేషనులో ఉన్న) విషయంలో

ఒ. పి. 16/58 లో నమోదుచేయబడిన అప్లికేషను నెం. 7/58 లో తీ. 29-9-58 తేదీ గల హైకోర్టువారి ఆర్డరుప్రకారం పై కంపెనీ అఫిషియల్ లిక్విడేటరుగారు ఒక 35 H. P. ఎలెక్ట్రిక్ మోటారు; పగ్ మిక్స్ మరియు పైప్ మిషను భాగాలు వివిధ రకములగు స్టోన్ వేర్ పంపులు, శానిటరి పరికరాలు, జాడీలు, ఇటుకలు, మంగుళూరు పెంకులు, శ్యాకరి వగైరా వస్తువులు దోమలగూడలో కంపెనివద్ద 22-12-58 తేదీ సోమవారము ఉదయం 11 గం॥ లగాయతు సా॥ 4 గం॥ వరకు బహిరంగ వేలమున విక్రయించెదరు.

హైకోర్టుబిల్డింగ్సు
14-12-58

(సం) టి. లక్ష్మయ్య,
అఫిషియల్ లిక్విడేటరు
తాజ్ క్లబ్ పర్యూస్ లిమిటెడ్ (లిక్విడేషనులోనున్న)
హైద్రాబాద్.

స్పెషల్ ఆఫీసరు, ఇండియన్ మెడికల్ డిపార్టుమెంటు

మోతిగల్లీ, హైద్రాబాదు-2 రక్కన్.

ఈ క్రింద ఉదహరింపబడిన ఉద్యోగములకు 31-12-58 లోపుగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. లెక్చరర్ గ్రేడ్ III ఆయుర్వేదములో రు. 175 375.
   విద్యార్హతలు:-ఆయుర్వేదాచార్యగాని. హెచ్ పి ఐ.ఎమ్. గాని, జి.సి ఐ.ఎమ్ గాని, ఎల్. ఐ.ఎం. గాని, హైదరాబాదు యొక్క ఆయుర్వేద విశారదగాని, లేక అందుకు సమానమైన రిజిస్టర్డు అర్హతగాని ఉండవలెను.
   సంస్కృతమునందు మంచి జ్ఞానము గడించి అధ్యాపనానుభవము గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
   వయస్సు:- ముప్పది సంవత్సరములకు లోపు ఉండవలెను.
2. వైద్యులు:- ఆయుర్వేదము-180-202.
   విద్యార్హతలు:- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క ఆయుర్వేద విశారదగాని లేక సమానార్హత కలిగి యుండవలెను.
   వయస్సు:- ముప్పది సంవత్సరముల లోపు ఉండవలెను.
3. లైబ్రేరియన్:- 90-120.
   విద్యార్హతలు:- ఏదైనా విశ్వవిద్యాలయములో పట్టభద్రుడై యుండి లైబ్రరీ పనియందు డిప్లొమా సంపాదించి యుండవలెను.
   వయస్సు:- ఇరువదియైదు సంవత్సరములలోపు ఉండవలెను.
4. నర్సులు:- 85-5-150.
   విద్యార్హతలు:-నర్సింగ్‌లో ఆమోదింపబడిన విద్యాలయపు డిప్లొమా ఉండవలెను. పూర్వానుభవము ఉండవలెను. నర్సింగ్ కౌన్సిలులో రిజిస్టరు పొంది యుండవలెను.

ఇంటర్వ్యూకు పిలిచినచో దరఖాస్తుదారులు తమ స్వంత ఖర్చులతో హైదరాబాదుకు రావలసియుండును. దరఖాస్తులతో డిప్లొమా సర్టిఫికెట్లు మరియు ఇతర అవసరములైన పత్రముల ధ్రువ పరచబడిన నకళ్లు పంపవలెను. స్వంత చిరునామాగల పోస్టు కవరు పంపినచో దరఖాస్తు పంపబడును.

యం. విశ్వేశ్వరశాస్త్రి
స్పెషల్ ఆఫీసరు, ఇండియన్ మెడిసెన్ డిపార్టుమెంటు.

Edited Printedand Published by N. Naotham Reddy M. A. for the Golkonda Publication Ltd the Golkonda Press Hyderabad (A.P.)